Vol/సంపుటి: 1 | No./సంచిక: 333 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in సోమవారం, 03 జూలై 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag





# ఇక రూ.4 వేల పెన్షన్

## ఖమ్మం సభలో వితంతువులు, వృద్ధుల పెన్షన్‌పై కాంగ్రెస్ ప్రకటన

- ప్రధాని గుప్పిట్లోనే కేసీఆర్ కుంభకోణాలు.. మోడీ చేతిలో కీలుబొమ్మగా కేసీఆర్
- బీఆర్ఎస్ అంటే బీజేపీ రిష్తేదార్ సమితి.. తెలంగాణలో బీజేపీ అడ్రస్ గల్లంతు
- ధరణితో భూములను దోచుకుంటున్న కేసీఆర్
- తెలంగాణలోనూ కర్ణాటక ఫలితాలే
- కాంగ్రెస్ నేతల ఘర్ వాపసిని ఆహ్వానిస్తున్నాం: ఖమ్మం సభలో రాహుల్ గాంధీ

ఖమ్మం,జులై 2(యదార్థవాది): ఖమ్మం గుమ్మం సాక్షిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక ప్రకటన చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వితంతువులు,వృద్ధులకు రూ. 4వేల పెన్షన్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆదివాసీలకు పోడు భూములు పంపిణీ చేస్తామన్నారు. ఆదివారం జనగర్జన పేరుతో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభకు రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోను ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వితంతువులు, వృద్ధులకు నాలుగు వేల పెన్షన్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇక రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ బీ టీమ్‌ల మధ్య ప్రధాన పోరు ఉంటుందని, తెలంగాణలో బీజేపీ అడ్రస్ లేకుండా పోయిందని రాహుల్ పేర్కొన్నారు. 'భారత్ జోడో' యాత్ర తెలంగాణకు రావడం ఎంతో సంతోషకరంగా ఉంది. నా యాత్రను విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. యాత్రలో దేశాన్ని కలిపే విషయమే మిగతా 2లో..



## వివేకా హత్య కేసులో ఉత్కంఠ!

- సుప్రీం కోర్టును ఆశ్రయించిన దస్తగిరి..
- ఆర్థిక స్థోమత లేనందున న్యాయ సహాయం కల్పించాలంటూ వేడుకోలు
- వివేకానందరెడ్డి హత్య కేసులో తనను బాధితుడిగా పరిగణించాలంటూ పిటిషన్

అమరావతి, జులై 2, (యదార్థవాది) వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకేసులో కీలక పరిణామం చోటుయసుకుంది. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు న్యాయ సహాయం చేయాలని కోరారు. ఇదే సమయంలో ఈ కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు సీబీఐకి ఇచ్చిన గడువు ముగిసింది. అవినాశ్ కు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సునీత సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసారు. సునీత...దస్తగిరి పిటీషన్లను విచారించనున్న సుప్రీం కేసు విచారణ గుడవు పైన నిర్ణయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది. వివేకా హత్య కేసులో విచారణ కోసం సీబీఐ నిర్దేశించిన గడువు ముగిసింది. జూన్ మిగతా 2లో..

## ఇక కేసీఆర్ పతనం ప్రారంభమైనట్టే

- కేసీఆర్ పాలనలో అడుగడుగునా నిర్బంధాలే
- ప్రజలు ఆంక్షలను ఛేదించుకుని బయటికి రావాలని పిలుపు
- ఖమ్మంలో కాంగ్రెస్ జనగర్జన సభలో ప్రజా గాయకుడు గద్దర్



ఖమ్మం,జులై 2(యదార్థవాది): ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఖమ్మంలో కాంగ్రెస్ జనగర్జన సభకు హాజరయ్యేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ పతనం ప్రారంభమైనట్టేనని అన్నారు. కేసీఆర్ పాలన నిర్బంధపూరితంగా నడుస్తోందని విమర్శించారు. తెలంగాణ సమాజంపై నిర్బంధాలే పతనానికి నాంది అని పేర్కొన్నారు. ప్రజలు చైతన్యవంతులై ఇలాంటి నిర్బంధాలను ఛేదించుకుని బయటికి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గద్దర్ సీఎం కేసీఆర్ విధానాలను విమర్శిస్తూ అప్పటికప్పుడు పాట పాడారు. ఉపా కేసులు ఉన్నప్పటికీ తాను పాడటం మానేయలేదని స్పష్టం చేశారు. కోరుకుంటే తాను కాంగ్రెస్ పార్టీలో చేరగలననని, కానీ ఇప్పటికే తాను గద్దర్ ప్రజా పార్టీ పేరిట ఓ పార్టీ స్థాపించానని ఆయన వెల్లడించారు. తెలంగాణలో యుద్ధం మొదలైందని, ప్రజాస్వామిక పద్ధతిలో ఆ యుద్ధాన్ని ఓట్ల రూపంలోకి మలిచేందుకు ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని గద్దర్ సూచించారు.



## ఎవడ్రా మమ్మల్ని ఆపేది?

- బారికేడ్లు పెడితే భయపడిపోయి ఆగిపోతామా?
- మీటింగ్‌కు వెళ్లొద్దని ప్రజలకు డబ్బులిచ్చి అడుక్కుంటున్నారంటూ ఎద్దేవా
- పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా ప్రవర్తిస్తున్నారు: రేణుకా చౌదరి

2లో..



## కాంగ్రెస్ సభకు ప్రభుత్వ అడ్డంకులు సరికాదు

- డబ్బులు కడతామన్నా ఆర్టీసీ బస్సులు ఇవ్వడంలేదు
- ఇతర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారని ఆరోపణ
- ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత
- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

2లో..



## మసీదును ప్రారంభించిన హిందూ మతగురువు

- కొప్పల్ జిల్లా భనపూర్ లో నూతనంగా మసీదు నిర్మించుకున్న ముస్లింలు
- గ్రామంలో ముస్లిం కుటుంబాలు ఐదు మాత్రమే ఉన్న వైనం
- మసీదు ప్రారంభోత్సవానికి గావి మఠాధిపతిని ఆహ్వానించిన ముస్లింలు
- సంతోషంగా ప్రారంభోత్సవానికి వచ్చిన గావిసిద్ధేశ్వరస్వామి

2లో..

# ఎన్టీఆర్ లాంటి సీఎం అరుదు

## లోక్‌సత్తా జేపీ కీలక వ్యాఖ్యలు

2లో..





కీసర జులై 2 (యదార్థవాది) రాచకొండ స్పెషల్ బ్రాంచ్ నుంచి బదిలీపై కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా సీఐ వెంకటయ్యను నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కీసర సీఐగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, అన్నంరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైకి మాల మహానాడు సన్మానం




అడ్డగూడూరు జులై 2 (యదార్థవాది) అడ్డగూడూర్ మండల పోలీస్ స్టేషన్ కి బదిలీపై వచ్చిన నూతన సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజుని మాల మహానాడు తుంగతుర్తి అధ్యక్షులు ఎలిజాల ప్రవీణ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల సైదులు కురిమిళ్ళ కరుణాకర్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఫ్రాన్స్ తోనూ అమెరికా తరహా ఒప్పందం

**ఆధునిక తరం యుద్ధ విమాన ఇంజిన్ టెక్నాలజీ అందించేందుకు ఫ్రాన్స్ అంగీకారం**

**భారత్ కు చెందిన ఏఎంసీఏ ప్రాజెక్టుతో ఫ్రాన్స్ సంస్థ సఫ్రాన్ భాగస్వామ్యం!**

**న్యూఢిల్లీ,జులై 2(యదార్థవాది)** ఈ నెల 14న ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం జరగనుండగా, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ వేడుకలకు హాజరుకానున్నారు. అయితే మోదీ పర్యటనకు ముందు ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందం కుదిరినట్టు తెలుస్తోంది. ఇటీవలే మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఎంతో కీలకమైన జెట్ ఇంజిన్ ఒప్పందం కుదిరింది. ఆధునిక యుద్ధ విమానాలకు గుండెకాయ వంటి జీఈ-414 ఇంజిన్లను ఇకపై భారత్ లోనే తయారుచేసేందుకు అవసరమైన టెక్నాలజీని అమెరికా 100 శాతం బదిలీ చేయనుంది. ఇప్పుడు భారత్-ఫ్రాన్స్ మధ్య కుదిరిన ఒప్పందం కూడా అలాంటిదేనని భావిస్తున్నారు. ఫ్రాన్స్ కు చెందిన అగ్రగామి ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ తయారీ సంస్థ సఫ్రాన్... భారత్ చేపడుతున్న అడ్వాన్స్ డ్ మల్టీ రోల్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రాజెక్టులో పాలుపంచుకోనుంది. ఈ మేరకు సంయుక్త భాగస్వామ్యానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆమోదం తెలిపారు. ప్రధాని మోదీ ఫ్రాన్స్ పర్యటనకు ముందే ఈ ఒప్పందం తెరపైకి రావడం శుభపరిణామంగా భావిస్తున్నారు. ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే 100 కేజీల న్యూటన్ ఇంజిన్ పూర్తిగా భారత్ లోనే తయారుకానుంది. అయితే, దీనిపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

## సంపులో పడి వివాహిత మృతి



**మనోహరాబాద్, జులై 2(యదార్థవాది)** మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామానికి చెందిన మజ్జతి రవీందర్ సహోదరి అయిన సరితను 19 సంవత్సరాల క్రితం చిన్న రావులపల్లి గ్రామానికి చెందిన సారాగి సత్యనారాయణకు ఇచ్చి వివాహం చేశారు. ఇటీవలే సత్యనారాయణ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకొన్నారు. ఇది జరిగినప్పటి నుండి సరిత మానసికంగా కృంగిపోవడంతో సరిత సోదరుడు రవీందర్ ఆమెను వారి స్వగ్రామమైన కూచారంకి పిల్లలతో సహా తీసుకొని వచ్చారు. మొన్న మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో సరిత తన కొడుకు నిశాంత్ తో మీ నాన్న లేకుండా నేను బతకలేను, నేను చనిపోతాను జాగ్రత్తగా ఉండండని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయింది. ఆ తర్వాత ఆమె గురించి గ్రామంలోని బావిలో వెతకడం జరిగింది. అయితే ఆదివారం వారి ఇంటిలోనే గల సంపులో ఆమె మృతి చెంది కనిపించారు. మృతురాలి సోదరుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవ పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని సిఐ సందీప్ రెడ్డి తెలిపారు.

## ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు

**హైదరాబాద్,జులై 2(యదార్థవాది):** తమ ఆదేశాలను పాటించకపోవడంతో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, చీఫ్ మేనేజర్‌లకు తెలంగాణ హైకోర్టు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఆర్టీసీ ఉద్యోగుల క్రెడిట్ సొసైటీకి బకాయిలు చెల్లించాలని న్యాయస్థానం ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. కానీ, తమ ఆదేశాలు అమలుకాకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని పేర్కొంటూ సజ్జనార్, ఆర్టీసీ చీఫ్ మేనేజర్ కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. నేరుగా హాజరు కావడం ద్వారాగానీ, న్యాయవాది ద్వారాగానీ వివరణ ఇవ్వాలని సూచించింది.







మొదటిపేజీ తరువాయి..

అందరితో మాట్లాడాను. మన ఐడీయాలజీ కేవలం దేశాన్ని కలపడం మాత్రమే. దేశమంతా భారత్ జోడో యాత్రకు మద్దతుగా నిలిచింది. యాత్ర ద్వారా దేశంలో ద్వేషాన్ని, విద్వేషాన్ని దూరం చేసే ప్రయత్నం చేశాం' అని రాహుల్ తెలిపారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన పొంగులేటిని రాహుల్ అభినందించారు. అలాగే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టిన భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వంతో పులిలా పోరాడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రాహుల్ తెలిపారు. 'ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కంచుకోట, ప్రతిసారి మమ్మల్ని ఆదరించింది. ఇక బీఆర్ఎస్ అంటే బీజేపీ రిస్తేదార్ పార్టీ. బీఆర్ఎస్ బీజేపీకి బీటీమ్‌గా మారిపోయింది. తెలంగాణ ముఖ్యమంత్రి తన జాగీరు అనుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్లు రూపాయల అవినీతి జరిగింది. ధరణి పోర్టల్ సమస్యలను యాత్రలో తెలుసుకున్నాను. కేసీఆర్ హయాంలో రైతులు, ఆదివాసీలు, యువత, దళితులు అందరూ నష్టపోయారు. మోదీ చేతిలో కేసీఆర్ రిమోట్ ఉంది. సీఎం కేసీఆర్ అవినీతికి ప్రధాని మోదీ అండదండలున్నాయి.తెలంగాణలోనూ కర్ణాటక తరహా ఫలితాలు వస్తాయి. అధికారంలోకి వస్తే సమాజంలోని అన్ని వర్గాలను ఆదుకుంటాం. గిరిజనులకు పోడు భూములు ఇస్తాం. తెలంగాణలో బీఆర్ఎస్‌ను కచ్చితంగా ఓడిస్తాం. కార్యకర్తలే కాంగ్రెస్‌కు వెన్నెముక. మీరు బీఆర్ఎస్‌ను సులభంగా ఓడించగలరు' అంటూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు రాహుల్.

లీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా ప్రవర్తిస్తున్నారని రేణుకా చౌదరి ఫైర్ అయ్యారు. ఆర్టీసీ బస్సులు ఇవ్వకుండా అడ్డుకున్నారని, ఆర్టీసీ బస్సులు ఇస్తే ఎంత, ఇవ్వకపోతే ఎంత అని విరుచుకుపడ్డారు. తమ కార్యకర్తలు నడిచైనా సరే సభకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.''మేం పర్మిషన్లు అడిగాం నువ్వు ఇచ్చావు. ఇప్పుడు నువ్వు మనసు మార్చుకున్నావు కానీ మా మూడ్ ఇప్పుడు మారదు. నువ్వు బస్సులు ఇవ్వకపోతే పోవియ్ డోంట్ కేర్. కాళ్లతో నడిచి వస్తారు ప్రజలు డబ్బులు ఇచ్చి మరీ మీటింగ్‌కు వెళ్లొద్దని చెబుతున్నారట అడుక్కుతినే వెధవలు" అంటూ మండిపడ్డారు.

## కాంగ్రెస్ సభకు ప్రభుత్వ అడ్డంకులు సరికాదు



**ఖమ్మం,జులై 2(యదార్థవాది):** ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభ జరగనుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ సభకు వస్తున్నారు. అయితే ఖమ్మం సభకు బీఆర్ఎస్ అనేక అడ్డంకులు సృష్టిస్తోందని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దీనిపై స్పందిస్తూ, కాంగ్రెస్ జనగర్జన సభకు ప్రభుత్వమే అడ్డంకులు సృష్టించడం కరెక్ట్ కాదని అన్నారు. రాహుల్ గాంధీ సభకు అడుగడుగునా ఆంక్షలు విధించడం ఏంటి? కేసీఆర్ కు చెప్పేదొక్కటే... ప్రజాస్వామ్యంలో విపక్షాలకు సభలు, పోరాటాలు, ధర్నాలు నిర్వహించుకునే హక్కు ఉందని స్పష్టం చేశారు.డబ్బులు కడతామన్నా ఆర్టీసీ బస్సులను ఇవ్వలేదని, జనం ప్రైవేటు వాహనాల్లో సభకు వెళుతున్నా అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. "ఎక్కడ మీటింగులు జరిగినా ఆర్టీసీ బస్సులు ఉపయోగించుకోవడం సాధారణంగా జరిగే విషయమే. కానీ కాంగ్రెస్ జనగర్జన సభకు భయపడిన రాష్ట్ర ప్రభుత్వం బస్సులను ఇవ్వడంలేదు. ఇతర వాహనాలను కూడా ఆపేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు. ఇలా కక్ష గట్టి మరీ జనాన్ని కాంగ్రెస్ సభకు రాకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. 35 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడూ చూడలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే సభను సజావుగా నడిపేందుకు పోలీసులకు తగిన సూచనలు చేయాలి... లేకపోతే జరిగే పరిణామాలకు బాధ్యత ప్రభుత్వమే వహించాల్సి ఉంటుంది" అని కోమటిరెడ్డి హెచ్చరించారు. తాము ప్రజల పక్షాన పోరాడేందుకు సభలు పెట్టుకుంటుంటే ఇలా నిర్బంధం తరహా చర్యలు సరికాదని హితవు పలికారు. ఆఖరికి ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత నిరంకుశత్వాన్ని చూడలేదని అన్నారు. సొంత రాష్ట్రంలో ఈ నిర్బంధం ఏమిటి? అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహంతో ప్రశ్నించారు. సీఎం ఆదేశాల మేరకు పోలీసులు ఇలా చేస్తున్నారన్నది స్పష్టంగా తెలుస్తోందని, ఏదైనా జరగరానిది జరిగితే తమకేం సంబంధం లేదని స్పష్టం చేశారు. గత తొమ్మిదేళ్లుగా కాంగ్రెస్ శ్రేణులను ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని, అయినప్పటికీ తాము న్యాయపరంగా పోరాడుతున్నామే తప్ప హద్దు మీరలేదని చెప్పారు. ఇప్పుడు లక్ష మంది సభకు వస్తుండడం చూసి ఓర్వలేక ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ముందే హెచ్చరిస్తున్నాం... ఏం జరిగినా మాకేం సంబంధం లేదు... తెలంగాణ సమాజం అన్నీ గమనిస్తోంది అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉద్ఘాటించారు.

### మసీదును ప్రారంభించిన

## హిందూ మతగురువు

**భనపూర్, జులై 2(యదార్థవాది)** అనేక మతాలకు నెలవైన భారతదేశంలో మతసామరస్యం అనేది ఎప్పటినుంచో చర్చనీయాంశంగా ఉంది. తాజాగా, కర్ణాటకలో నిజమైన మత సామరస్యానికి నిదర్శనం వంటి ఘటన చోటుచేసుకుంది. కర్ణాటకలో ఓ హిందూ మతగురువు చేతుల మీదుగా మసీదు ప్రారంభోత్సవం జరుపుకుంది. కొప్పల్ జిల్లాలోని కుకనూర్ తాలూకా భనపూర్ గ్రామంలో ముస్లింలు నూతనంగా మసీదు నిర్మించుకున్నారు. ఈ మసీదు ప్రారంభోత్సవానికి స్థానిక ముస్లింలు గావి మఠానికి చెందిన అభినవ గావిసిద్ధేశ్వరస్వామిని ఆహ్వానించారు. ఆయన సంతోషంగా అంగీకరించి, మసీదు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మసీదును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, సామరస్య పూర్వక వాతావరణంలో జీవించడం ప్రతి ఒక్కరికీ అత్యవసరం అని పేర్కొన్నారు. నిజమైన మతం ఎప్పుడూ సామరస్యాన్నే ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు. తమ మతమే గొప్పదని విర్రవీగేవాళ్లు ఎప్పటికీ ఆ మతంపై విశ్వాసం లేనివాళ్లుగానే మిగిలిపోతారని గావిసిద్ధేశ్వరస్వామి అభిప్రాయపడ్డారు. ఓ వ్యక్తి ఎలాంటి వివక్ష లేకుండా రక్తదానం చేస్తాడో ఆ వ్యక్తి మనసా వాచా కర్మణా మతాన్ని అనుసరిస్తున్నట్టు భావించాలని తెలిపారు. "కేవలం మసీదులు, చర్చిలు, దేవాలయాలకు వెళ్లే వాళ్లే మతవాదులు కారు... ఇతరులను నొప్పించకుండా, మోసం చేయకుండా బతకడమే నిజమైన మతం నేర్పించే జీవన సూత్రం. నిజమైన మతం సామరస్యాన్నే కోరుకుంటుంది. ఈ గ్రామంలో ముస్లిం కుటుంబాలు ఐదు మాత్రమే ఉన్నాయి. అయినప్పటికీ వారు గ్రామస్తులతో కలిసిమెలిసి ఉంటున్నారు. ఇలా ఉండాలనే నిజమైన మతం చెబుతుంది" అని గావిసిద్ధేశ్వరస్వామి వివరించారు.

## వివేకా హత్య కేసులో ఉత్కంఠ!



మొదటిపేజీ తరువాయి..

నెలాఖరులోగా విచారణ పూర్తి చేయాలని గతంలో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కానీ, కేసు విచారణ పూర్తి కాలేదు. ఈ సమయంలోనే అనేక కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా దస్తగిరి సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసారు. దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని ఇప్పటికే కృష్ణారెడ్డి పిటీషన్ దాఖలు చేసారు. తనకు న్యాయ సహాయం కావాలని కోరుతూ దస్తగిరి సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. న్యాయవాదిని పెట్టుకునేంత ఆర్థిక స్థోమత తనకు లేనందున న్యాయవాదిని కల్పించాలని దస్తగిరి సుప్రీంకోర్టును కోరాడు. దీనిపై రేపు న్యాయస్థానం విచారించనుంది. ఇదే సమయంలో అవినాశ్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సునీత దాఖలు చేసిన పిటీషన్ పైనా విచారణ జరగనుంది. ఇదే ఇటు సుప్రీంకోర్టు ఈ కేసులో అవినాశ్‌రెడ్డిని ఎనిమిదో నిందితుడిగా చేరుస్తూ హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టులో దర్యాప్తు సంస్థ అనుబంధ చార్జిషీటు దాఖలు చేసింది. నిందితుల పాత్రను నిరూపించేలా కాల్ డేటా, సీసీటీవీ ఫుటేజీలు, గూగుల్ టేకౌట్, వివేకా ఇంటిలోని వైఫైకి సంబంధించిన సమాచారం, ఎఫ్ఎస్ఎల్ నివేదికలు, నిపుణుల అభిప్రాయాలు సహా భారీ డేటాను సమీకరించినట్లు వెల్లడించింది. జూన్ 30లోపు దర్యాప్తు పూర్తి చేయాలని సుప్రీంకోర్టు సీబీఐకి విధించిన గడువు ముగిసిపోయింది. ఆ నేపథ్యంలోనే ముగ్గురు నిందితుల పాత్రపై దర్యాప్తు సంస్థ అనుబంధ చార్జిషీటు దాఖలు చేసింది. వివేకా రాసిన లేఖపై వేలిముద్రలు గుర్తించేందుకు ఢిల్లీ ఎఫ్ఎస్ఎల్ చేపడుతున్న నిన్‌హైడ్రిన్ టెస్ట్ వివరాలు తెలియాల్సి ఉంది. దీంతో విచారణ గడువు పెంపు పైన సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది.

### ఆరోగ్యశ్రీపై టీడీపీకి సవాల్ విసిరిన మంత్రి విడదల రజని



**అమరావతి,జులై 2(యదార్థవాది)** ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని గుంటూరులో మీడియా సమావేశం నిర్వహించారు. కొన్నిరోజులుగా ఆరోగ్యశ్రీ పథకంపై టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీపై చర్చకు రావలంటూ టీడీపీకి ఆమె సవాల్ విసిరారు. ఆరోగ్యశ్రీపై బహిరంగ చర్చకు మేం సిద్ధం... మీరు సిద్ధమేనా? అంటూ చాలెంజ్ చేశారు. ఆరోగ్యశ్రీ పథకానికి ఏడాదికి రూ.3,400 కోట్లు ఖర్చు చేస్తామని విడదల రజని వెల్లడించారు. ఎమ్ ప్యానెల్ ఆసుపత్రుల సంఖ్యను 2,275కి పెంచామని తెలిపారు.

# ఎన్టీఆర్ లాంటి సీఎం అరుదు

**హైదరాబాద్,జులై 2(యదార్థవాది):** దివంగత ఎన్టీఆర్ ఏది అనుకుంటే అది సాధించేదాకా నిద్ర కూడా పోయేవారుకాదని లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ అన్నారు. 40 ఏళ్ల కిందటే ప్రతిపక్షాలను ఐక్యం చేసిన ఘనత ఎన్టీఆర్‌దని కొనియాడారు. ఎన్.టి.ఆర్. శతాబ్ది వేడుకల సందర్భంగా, ఎన్.టి.ఆర్. శాసనసభ ప్రసంగాలు, ఎన్.టి.ఆర్. చారిత్రక ప్రసంగాలతో పాటు శకపురుషుడు ప్రత్యేక సంచికపై సమాలోచనను ఎన్.టి.ఆర్. సెంటినరీ కమిటీ జూలై 2న నిర్వహించింది. ఈ సమావేశానికి సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్, జయప్రకాష్ నారాయణ, పరుచూరి గోపాలకృష్ణ హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ లాంటి వ్యక్తులు ప్రపంచంలోనే చాలా అరుదుగా ఉంటారని లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆయన విశేషమైన కృషి చేశారని చెప్పారు. ఏది అనుకుంటే అది సాధించే దాకా ఆయన నిద్రపోయేవారుకాదని అన్నారు. 40 ఏళ్ల కిందటే ప్రతిపక్షాలను ఐక్యం చేసిన ఘనత ఎన్టీఆర్‌దని చెప్పారు. ఎన్.టి.ఆర్. శతాబ్ది వేడుకల సందర్భంగా, ఎన్.టి.ఆర్. శాసనసభ ప్రసంగాలు, ఎన్.టి.ఆర్. చారిత్రక ప్రసంగాలతో పాటు శకపురుషుడు ప్రత్యేక సంచికపై సమాలోచనను ఎన్.టి.ఆర్. సెంటినరీ కమిటీ ఆదివారం (జూలై 2) నిర్వహించింది. ఈ సమావేశానికి సినీ కథా రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లోక్ సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ, డాక్టర్ పరుచూరి గోపాలకృష్ణ, నందమూరి రామకృష్ణ, కమిటీ చైర్మన్ టి.డి. జనార్ధన్ తదితరులు ప్రసంగించారు. కమిటీ వెలువరించిన మూడు గ్రంథాలు ఎన్.టి.ఆర్. వ్యక్తిత్వాన్ని, ఔన్నత్యాన్ని తెలియజేస్తాయని లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ అన్నారు. ఈ గ్రంథాలు ప్రజలందరికీ చేరాలని తాను కోరుకుంటున్నాని ఆయన చెప్పారు. ఎన్.టి.ఆర్. సినిమా, రాజకీయ జీవితంపై వెలువరించిన శకపురుషుడు ఆయన ప్రసంగాల పుస్తకాలను ఈ తరం తప్పకుండా చదవాలని, ఎన్.టి.ఆర్. నుంచి స్ఫూర్తి పొందాలని విజయేంద్రప్రసాద్ ఆకాంక్షించారు. తెలుగు జాతికి గుర్తింపు, గౌరవాన్ని తీసుకొచ్చిన మహనీయుడు.. నటుడు, నాయకుడు నందమూరి తారక రామారావు అని, ఆయన తెలుగు జాతికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటారని.. ఎన్.టి.ఆర్. శకపురుషుడని ఆయన అన్నారు.

**'శకపురుషుడు' ప్రతి ఇంట్లో ఉండదగ్గ పుస్తకం: పరచూరి**

ఎన్.టి.ఆర్. తనకు దైవంతో సమానమని, ఆయనతో పనిచేసే అవకాశం, అదృష్టం కలిగాయని రచయిత డాక్టర్ పరుచూరి గోపాలకృష్ణ అన్నారు. కమిటీ వెలువరించిన మూడు గ్రంథాల్లో శకపురుషుడు అత్యున్నతమైనదని పేర్కొన్నారు. అలాంటి గ్రంథాన్ని ఈ తరం పాఠకులకు అందించినందుకు కమిటీని అభినందిస్తున్నాని అన్నారు. 'శకపురుషుడు' ప్రతి ఇంట్లో ఉండదగ్గ పుస్తకమని చెప్పారు.

**అది నాకు మధుర స్మృతిగా మిగిలిపోయింది: సుమన్**

ఎన్టీఆర్‌తో నటించే అవకాశం కలగకపోయినా ఆయన్ని మూడు సార్లు కలిశామని నటుడు సుమన్ గుర్తుచేసుకున్నారు. ఆయన తనను ఎంతో ఆప్యాయంగా ఆదరించి, మాట్లాడటం జీవితంలో మరచిపోలేనని చెప్పారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టినప్పుడు స్ఫూర్తి పొంది విరాళంగా లక్ష రూపాయలను ఇచ్చిన ఆనందం తనకు మధుర స్మృతిగా మిగిలిపోయిందని సుమన్ అన్నారు.ఎన్టీఆర్ నిజంగా దైవాంశ సంభూతుడని దర్శకుడు బి. గోపాల్ అన్నారు. ఎన్.టి.ఆర్.ను దూరంగా చూస్తేనే జీవితం ధన్యం అయిపోతుందనుకున్న రోజుల్లో.. 'అడవి రాముడు' సినిమా షూటింగ్ సమయంలో ఆయన పక్కనే నిలబడి క్లాప్ కొట్టే అవకాశం వచ్చిందని.. జీవితంలో ఇంతకంటే తృప్తి, ఈ ఆనందం చాలు అని అనుకున్నానని ఆయన అన్నారు.నాన్నగారి శతాబ్ది ఉత్సవాలు ప్రపంచవ్యాప్తంగా జరగటం తమ కుటుంబానికి ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలగజేశాయని నందమూరి రామకృష్ణ అన్నారు. 'నా సోదరుడు బాలకృష్ణ, నా వివాహం తిరుపతిలో జరిగినప్పుడు నాన్నగారు స్వయంగా రాలేదని బాధపడ్డా.. ఆయన ప్రజల కోసం ప్రచారంలో ఉన్నాడని తెలిసి గర్వపడ్డాం' అని తెలిపారు. నాన్నగారి కృషి, పట్టుదల తమకు వారసత్వంగా వచ్చాయని ఈ సందర్భంగా రామకృష్ణ చెప్పారు.




**శకపురుషుడు పుస్తకావిష్కరణ**

'అన్నగారి శతాబ్ది సంవత్సరంలో వారికి నివాళిగా ఏదైనా చేయాలనే సంకల్పంతో ఒక కమిటీగా ఏర్పాటయ్యాం. అన్నగారి శాసనసభ ప్రసంగాలు, చారిత్రక ప్రసంగాలు, శకపురుషుడు పుస్తకాలు తీసుకురావటానికి 8 నెలలు అవిశ్రాంతంగా శ్రమించాం. కమిటీ సభ్యులంతా నిబద్ధతతో పనిచేశారు. ఇప్పుడు ఆ పుస్తకాలను అందరూ ప్రశంసిస్తుంటే మాకెంతో సంతోషంగానూ, సంతృప్తిగాను ఉంది' అని కమిటీ చైర్మన్ టి.డి. జనార్దన్ అన్నారు.

**రెండు రాష్ట్రాల్లో 100 అడుగుల విగ్రహం**

అన్నగారి వంద అడుగుల విగ్రహాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతిష్ఠించాలనే సంకల్పంతో ఈ కమిటీ పని చేస్తోందని, ఈ కమిటీని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సహిస్తున్నారని ఈ సందర్భంగా జనార్ధన్ తెలిపారు. ఈ సభలో కమిటీ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, దొప్పలపూడి రామ్ మోహన రావు, డి. మధుసూదన రాజు, మండవ సతీష్, శ్రీపతి సతీష్, కాట్రగడ్డ ప్రసాద్, విక్రమ్ పూల తదితరులు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్, కమిటీ సభ్యుడు భగీరథ ఈ సభను నిర్వహించారు.



**కమ్మర్ పల్లి, జులై 2 (యదార్థవాది):** మండల కేంద్రానికి చెందిన వంజరి రాజు ఇటీవల అనారోగ్యం పాలై పక్షవాతం బారిన పడి కాళ్ళు, చేతులు అచేతన స్థితికి వెళ్ళాయి.ఆదివారం ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ ఆయనను పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట సునీల్ సేన సభ్యులు ఉన్నారు.

## రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పొడవు పెంచాలి

### మెండోరా, భీంగల్ మండల ప్రజాప్రతినిధులు మంత్రి వేములకు విజ్ఞప్తి



**నిజామాబాద్, జులై 2 (యదార్థవాది):** భీంగల్ మున్సిపల్ కేంద్రంలో, మరియు మెండోరా మండల కేంద్రంలో కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ఇప్పటికే ప్రారంభించారని అందుకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మేండోరా మండల కేంద్రం ప్రజా ప్రతినిధులు, భీంగల్ మున్సిపల్ కౌన్సిలర్లు,వి.డి.సి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భీంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో మరో 450 మీటర్ల పొడవు,మెండోరా మండల కేంద్రంలో మరో 200 మీటర్లు సెంట్రల్ లైటింగ్,రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని మంత్రికి మెండోరా ప్రజా ప్రతినిధులు,భీంగల్ మున్సిపల్ కౌన్సిలర్లు,వి.డి.సి సభ్యులు ఆదివారం నాడు హైదరాబాద్ లో మంత్రి వేముల కు వేరు వేరుగా వినతి పత్రం అందజేశారు. మంత్రి అందుకు సానుకూలంగా స్పందించి ప్రయత్నం చేస్తానని అన్నారు.

## జాన్కంపేట్ లో గడప గడపకు బిజెపి



**ఎడపల్లి, జులై 2 (యదార్థవాది):** ఈరోజు ఎడపల్లి మండలము జాన్కంపేట్ గ్రామంలో సీనియర్స్‌ని కలిసి నరేంద్ర మోడీ గారి ప్రభుత్వ సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాల గురించి వివరించి, తొమ్మిదేళ్ల పాలన విజయాలను వివరిస్తూ, కరపత్రలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యామ్ సుందర్ వరయోగి. ఎడపల్లి మండల అధ్యక్షులు మోపాల కమలాకర్ రెడ్డి,బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కూరెల శ్రీధర్. సీనియర్ నాయకులు న్యావనది గోపాల్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు సురేష్,సర్పంచ్ సాయిలు, మహిళ మోర్చా అధ్యక్షురాలు ఉప్పు గంగలత, హనుమంఫారం సర్పంచ్ వంశీ, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు కొరకు వెల్లువెత్తుతున్న విరాళాలు



**ఎడపల్లి, జులై 2 (యదార్థవాది):** మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న హిందూ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కొరకు శ్రీ తొడుపునూరి నర్సింహులు గుప్తా 10116/- విరాళం ఇవ్వడం జరిగింది.అలాగే కూనేపల్లి నారాయణరెడ్డి 11111/-,విరాళం,గంగాధర్ (లండన్)10,116/-, విరాళం.అలాగే పెరుక విజేందర్( ఉపాధ్యాయులు)10,1116/- విరాళాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎడపల్లి చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి శివాజీ కమిటీ సభ్యులు కందిగట్ల రామచందర్,మల్లెపూల శ్రీనివాస్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ వరయోగి కి సన్మానం



**ఎడపల్లి, జులై 2 (యదార్థవాది):** ఎడపల్లి మండల కేంద్రంలోని తాడేం గ్రామ నివాసుడు శ్యామ్ సుందర్ వరయోగి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియమితులైన తరువాత మొట్టమొదటి సారిగా జాన్కంపేట్ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఈరోజు ఎడపల్లి మండల శాఖ తరుపున జనంపేట్ గ్రామ తరుపున సన్మానం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎడపల్లి మండల అధ్యక్షుడు మోపాల్ మోపాల కమలాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు న్యావనంది గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు సురేష్, ఐటీ సెల్ కన్వీనర్ సాయి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ● మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్



**హైదరాబాద్, జులై 2 (యదార్థవాది):** మాలల సమస్యలు పరిష్కరించడంతో పాటు అన్ని పార్టీలు రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పించేలా హామీ ఇవ్వాలని మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో మాలల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం జేఏసీ కార్యాలయంలో 33 జిల్లాల నేతలతో ఏర్పాటు చేసిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధళితబందు రెండవ విడతలో మాలలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హౌసింగ్ గృహలక్ష్మి పథకం ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయంలో మాలలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఇండ్లులేని మాలలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. ఈ నెల విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలన్నారు. లోయర్ ట్యాంక్ అంబేద్కర్ భవన పునర్నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. మాలల సమస్యలను పరిష్కరించకపోతే 2024 ఎన్నికల్లో జేఏసీ తరపున 119 స్థానాల్లో అభ్యర్థులను బరిలో దించుతామని అన్నారు. ఎమ్మెల్యే సాయన్న, కళాకారుడు సాయిచంద్ లకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించకపోవడం అత్యంత దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు రావుల అంజయ్య, మంత్రి నర్సింహయ్య జి.వినోద్ కుమార్ బి.బాలకిషన్ ఎం.భాస్కర్ జి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ లు ఎన్నికల్లో సత్తా చాటాలి

### ముదిరాజ్ సంఘం జాతీయ నాయకులు రొట్టెమ్ భూపతి



**తాండూరు, జులై 2 (యదార్థవాది)** ముదిరాజ్ లు అందరూ ఏకమై రాబోవు శాసనసభ ఎన్నికల్లో ముదిరాజ్‌ల సత్తా చాటాలని ముదిరాజ్ ల సంఘం జాతీయ నాయకులు రొట్టెం. భూపతి సభాముఖంగా వెల్లడించారు. పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి గ్రామ శివారులో గల జిపిఆర్ఎస్ గార్డెన్లో జిల్లా ముదిరాజ్ ల యువజన సంఘం అధ్యక్షులు లోంక నర్సింలు ఆధ్వర్యంలో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ముదిరాజ్‌ల సంఘం జాతీయ ముఖ్య నాయకులు, రొట్టెమ్ భూపతి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉన్న బిసి ముదిరాజ్ కులస్తులు చట్టసభలో లేకపోవడంతోనే మన హక్కులను సాధించలేకపోతున్నామని పేర్కొన్నారు. 119 ఎమ్మెల్యే స్థానాలలో కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారన్నారు. ఇకనైనా ముదిరాజ్‌లు ఐక్యతగా ఉండి వచ్చే ఎన్నికలలో సత్తా చాటుదామని పిలుపునిచ్చారు, జిల్లా ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులులుంక నర్సింలు ఆధ్వర్యంలో తాండూరు పట్టణ కేంద్రంలోని కాళికాదేవి ఆలయం నుండి జిపిఆర్ఎస్ గార్డెన్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్‌ల సంఘం నాయకులు జగన్ మోహన్ రావు, శ్రీనివాస్, శంకర్, నరేష్ మహారాజ్, ఉత్తం చంద్, బీసీ సంఘం నాయకులు రాజ్ కుమార్, నర్సింలు ముదిరాజ్ సంగం నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద గడపకు పెద్దకొడుకు అవుతాను

### డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్



**అనంతగిరి, జులై 2 (యదార్థవాది)** నియోజకవర్గంలో ప్రతి పేదవారి కుటుంబంలో నేనుంటా అంటూ ముందుకు వచ్చి వారిని ఆదరించి వారికి చేదోడు వాదోడుగా ఉంటానని డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు. ఆదివారం అనంతగిరి మండల పరిధిలోని వసంతపురం గ్రామానికి చెందిన సాలె వినయ్ గత కొద్దిరోజుల క్రితం యాక్సిడెంటుకు గురి అయినాడని తెలుసుకుని మెడికల్ ఖర్చుల నిమిత్తం 10 వేలకు ఆర్థిక సహాయము అందించిన డాక్టర్ అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో ఏదైనా ఇష్యూ జరిగితే ఆ కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురి అవుతుందని ఆయన తెలిపారు. గ్రామాలలో పేదవారు కలోగంజా తాగి నాలుగు పైసలు సంపాదించు కుంటే అవి విద్యకు వైద్యానికి ఖర్చుపెట్టి ఆ కుటుంబం నానా ఇబ్బందులకు గురి అవుతుందని అన్నారు. కావున గ్రామాలలో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్య వైద్యాన్ని వారికి ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో ఎంతో మందికి అండగా ఉంటూ వారికి చెదోడు వాదోడుగా ఉంటానని అన్నారు.నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ నాయుడు దేశినేని,మల్లేపల్లి శేఖర్,బండి గోపి,కతిమాల వెంకన్న,పులిగండ్ల శ్రీనివాసరావు(సర్పంచ్),మొండితోక.రాములు,సాయి,యేసు, నెమ్మది,శ్రీను, మొండితోక బాబు,రాకేష్,బుక్యా రాంచంద్, సాలెగోపి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి వేములవాడ అధ్యక్షుడిగా శ్రీధర్

**వేములవాడ, జులై 2 (యదార్థవాది)** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వేములవాడ పట్టణ శాఖ అధ్యక్షుడిగా ముప్పిడి శ్రీధర్ ను నియమిస్తున్నట్లు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం పట్టణంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యంఅధ్వర్యంలోపార్టీసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముప్పిడి శ్రీధర్ సేవలు గుర్తించి పట్టణ అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు.వేములవాడలోపార్టీపూర్వవైభవంకోసం పాటుపడాలని సూచించారు. అలాగే పట్టణ కమిటీని పూర్తిస్థాయిలో వేయడమే కాకుండా పట్టణ పరిధిలోని అన్ని వార్డుల్లో పార్టీ కమిటీలు వేసేందుకు సత్వర నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.తనపై నమ్మకంతో టిడిపి పట్టణ శాఖ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ పెద్దలకు ముప్పిడి శ్రీధర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి తీసుకురావడానికిఅందరితోకలిసిశాయశక్తులాకృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం కో- ఆర్డినేటర్ పులి రాంబాబు గౌడ్ ముంజ ఉపేందర్, వలి మొహమ్మద్ అంజయ్య రవీందర్, రామస్వామి వెంకయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పూర్వ వైభవానికి కృషి



### తెలుగుదేశం అధికార ప్రతినిధి దామెర సత్యం

**వేములవాడ, జులై 2 (యదార్థవాది)** వేములవాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం పిలుపునిచ్చారు.ఆదివారం తెలుగుదేశం పార్టీ నియజకవర్గ కోఆర్డినేటర్ పులి రాంబాబు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా దామెర సత్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వేములవాడ నియోజకవర్గం కంచుకోట లాంటిదన్నారు. నియోజక వర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకు రావాల్సిన బాధ్యత మనందరిపై ఉందనీ తెలిపారు. ముఖ్యంగా గ్రామ, మండల, పట్టణ కమిటీలను వెంటనే నియమించుకుని పార్టీ కార్యక్రమాలను విస్తృతపర్చాలన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ చూపించడం లేదని,దక్షిణ కాశీగా పేరొందిన రాజన్న శైవ క్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వీడాలన్నారు. వేములవాడ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయ అభివృద్ధికి 500 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించారే తప్ప నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా రాజన్న ఆలయానికి నిధులు కేటాయించి వెంటనే ప్రతిపాదిత పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఆలయంలో అభిషేక మండపం, నిత్య కళ్యాణ మండపం, కళ్యాణం కట్ట క్యూ కాంప్లెక్స్ నిర్మాణాలతో తోపాటు గుడి చెరువును మూసి కొత్త చెరువు నిర్మాణం చేపట్టాలన్నారు.దేవాలయ అభివృద్ధి పనులు ప్రారంభించకుంటే పక్షం రోజుల్లో టీడీపీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేపడతామని హెచ్చరించారు. అలాగే ఆధ్యాత్మిక భావనలో జీవితాలు కొనసాగిస్తున్న జోగినీలకు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జి జంగం అంజయ్య, ఎస్సీ సెల్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు బోలుమల్ల సదానందం పార్టీ రాష్ట్ర నాయకులు మంజ ఉమేందర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్, పార్టీ నాయకులు వల్లి మొహమ్మద్ గిన్నె రవీందర్ ఎం అంజయ్య, రామస్వామి గౌడ్, వెంకయ్య, రాములు, ప్రశాంత్ శ్రీనివాస్ అంజయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ వేడుక

### ఆనందం వ్యక్తం చేసిన పూర్వ విద్యార్థులు



**ముస్తాబాద్, జులై 2 (యదార్థవాది) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మహర్షి ఉన్నత పాఠశాలలో 2001 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దాదాపు 22 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందని, ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి చదువు క్రమశిక్షణతో కూడిన, ఉన్నతమైన విద్యను అభ్యసించామని, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ వారు నేర్పిన విద్యాబుద్ధులతోనే మేము ఉన్నత స్థాయిలో స్థిరపడ్డామని సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పుడు విద్యా వ్యవస్థ పూర్తిగా మారిందని,నర్సరీ నుండే లక్షల ఖర్చు అవుతుందని, క్రమశిక్షణ, నైతిక విలువలు,గౌరవ మర్యాదలు ఇవేవి పిల్లలకు తెలియడం లేదని ఆవేదనతో అప్పటి రోజులు గుర్తుచేసుకున్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలకు ఎదగలరని ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, వేణుగోపాలరావు, శ్రీనివాస్ గౌడ్, సంతోష్,దేవరాజు,ముసిరుద్దీన్, వసుమతి, మాధవి, శ్రీలత,పద్మ, అంజయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన కేకే



**ముస్తాబాద్, జులై 2 (యదార్థవాది) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చీకోడ్ గ్రామంలో కొప్పు రమేష్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బాల్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. వారి సమక్షంలో ఇతర పార్టీల నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ తొమ్మిది ఏళ్ల పాలనలో దళితులకు మూడెకరాల భూమి,కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య,నిరుద్యోగ భృతి,రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ పంట నష్ట పరిహారం ఊసే లేదన్నారు. పేపర్ లీకేజీ తో 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ, ధాన్యానికి 26 వందల మద్దతు ధర కల్పిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చికోడ్ గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్, పట్టణ అధ్యక్షుడు రాజు ముస్తాబాద్ ఎంపీటీసీ గుండెల శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు బాల్రెడ్డి, మహేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేష్,యువకులు నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ లైఫ్ ఫౌండేషన్ సేవలు చిరస్మానీయం

### ధర్పల్లి జెడ్.పి.టి.సి బాజిరెడ్డి జగన్



**ఆర్మూర్, జులై 02 (యదార్థవాది)** మండల కేంద్రంలో సేవ్ లైఫ్ ఫౌండేషన్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు ఫౌండేషన్ సభ్యు లు ప్రభాస్, దినేష్ చేస్తున్నారు. వీరి సేవలను గుర్తించి ప్రముఖులు అభినందించడం జరుగుతుంది. తాజాగా టీ.ఎస్.ఆర్టీసీ చైర్మన్ మరియు నిజామాబాద్ రూరల్ శాసనసభ సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ కుమారుడు నిజామాబాద్ జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షుడు మరియు ధర్పల్లి జెడ్.పి.టి.సి బాజిరెడ్డి జగన్ సేవ్ లైఫ్ ఫౌండేషన్ చేస్తున్న సేవలకు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రభాస్ ని శాలువాతో సన్మానించి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు చిరస్మనీయమని మున్ముందు వీరి సేవలు ఇంకా విస్తరించాలని తెలియజేశాడు. తమ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి మాకు సన్మానించి ఉత్తేజపరిచిన బాజిరెడ్డి జగన్‌కి సేవ్ లైఫ్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యుడు ప్రభాస్ తెలియజేయడం జరిగింది.

రామంతపూర్ గ్రామ పెద్దల సమక్షంలో అమ్మవారి ఘటం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావుల జంగయ్య తో పాటు రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

-హైదరాబాద్, జూలై 2 (యదార్థవాది)

## ధరణికి వ్యతిరేకంగా పోరాటం

### కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క




**ఖమ్మం, జులై 2 (యదార్థవాది)** జనగర్జన సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఆ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. సభావేదికగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ధరణిని రైతులు వ్యతిరేస్తున్నారని వ్యాఖ్యనించారు. ధరణికి వ్యతిరేకంగా రైతులతో కలిసి పోరాడటానికి తామంతా సిద్దంగా ఉన్నామని తెలిపారు. పీపుల్స్ మార్చ్ యాత్రను ఆదిలాబాద్ నుంచి ప్రారంభించాని.. ఈ యాత్రలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకున్నామని తెలిపారు. రాష్ట్ర సందను సీఎం కేసీఆర్ కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ది కేవలం మాటల ప్రభుత్వమే కాని చేతల ప్రభుత్వం కాదన్నారు. అలాగే తాను చేపట్టిన పీపుల్స్ మార్చ యాత్ర కూడా భట్టి పాదయాత్ర కాదని.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే వ్యతిరేకంగా చేపట్టిన యాత్ర అని పేర్కొన్నారు. ఈ యాత్రలో భాగంగా అనేక చోట్లు తిరిగానని తెలంగాణ వస్తే ప్రజలు తమ భూములు తమకు వస్తాయని అనుకున్నారని కానీ అధికార నేతలు పోడు భూములు లాక్కోడానికి ప్రయత్నించారని విమర్శించారు. పాదయత్రలో తమను ప్రజలు ఎంతో ప్రోత్సహించి ముందుకు నడిపించారని తెలిపారు.

## గన్నవరంలో.. రాహుల్ కు ఘన స్వాగతం



**గన్నవరం, జులై 2 (యదార్థవాది)** ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో ఆదివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయానికి రాహుల్ గాంధీ చేరుకున్నారు. రాహుల్ గాంధీకి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు మన స్వాగతం పలికారు. ఏపీసీసీ తెలంగాణ ఐసీసీ సెక్రటరీ మణిక్యారావు థాక్రే, విపి, జేడీ శీలం సుంకర పద్మశ్రీ విమానాశ్రయానికి చేరుకుని రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు.

## గంగప్ప కార్మికుల ఆత్మీయ సమావేశం



**నాగోల్, జూలై 2 (యదార్థవాది):** ఉప్పల్ పారిశ్రామికవాడలో గంగప్ప కేబుల్స్ కంపెనీగా ప్రసిద్ధి చెంది సురానా ఉద్యోగ్ లో గంగప్ప ఇండస్ట్రీస్ గా రూపాంతరం చెందిన కంపెనీ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. నాగులు లోని గ్రాండ్ కినారా హెూటల్ లో సుమారు 25 సంవత్సరాల క్రితం మూతపడిన కంపెనీ కార్మికులు అధికారులు ఒక్కచోట చేరి తమ అనుభవాలను సంతోషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తమ పిల్లలు చేస్తున్న పనులను వారి ఎదుగుదలను ఆత్మీయ పలకరింపులతో చర్చించుకుని సేద తీరారు. ఈ కార్యక్రమంలో సివి రావు, బాలేశం కదారి, ఎస్. రామచందర్, టి గోవర్ధన్, బి ఎస్ రెడ్డి, టైం కీపర్ రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, సాగర్, కుమారస్వామి, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

- అనుచరులతో కలిసి ఇండ్లలోకి చొరబడి దాడులు
- కార్పొరేటర్ భర్తతో ప్రాణహాని
- మేడిపల్లి పోలీసులకు బాధితుల ఫిర్యాదు




**బోడుప్పల్, జూలై 2 (యదార్థవాది)** మేడ్చల్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అనుచరుడు బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ చెందిన బీఅర్ఎస్ పార్టీ కార్పొరేటర్ భర్త దానగళ్ల అనితా భర్త బీఅర్ఎస్ పార్టీ నేత దానగళ్ల యాదగిరి కాలనీ వాసులపై దౌర్జన్యాలకు పాల్పడ్డాడు. బాధితులు తెలిపిన ప్రకారం శనివారం రాత్రి సుమారు 11:30 ప్రాంతంలో బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ ఫేజ్ -2 లో నివాసం ఉంటున్న బైరుగోండ మల్లేష్ తన పని ముగించుకుని ఇంటికి చేరుకున్న సమయంలో కార్పొరేటర్ భర్త యాదగిరితో పాటు అనుచరులు పల్లేర్ల బాలకృష్ణ (బోడుప్పల్ మున్సిపల్ జలమండిలి ఉద్యోగి) పల్లెర్ల నగేష్,(బోడుప్పల్ మున్సిపల్ జలమండలి ఉద్యోగి) శశి,మైసగళ్ల శివ ( బోడుప్పల్ మున్సిపల్ ఉద్యోగి) , శంకర్ (శ్రీకాంత్,దానగళ్ల వెంకటేష్ లతో పాటు మరికొంత మంది కలిసి తాగిన మైకంలో మల్లేష్ పై విచక్షణ రహితంగా రాళ్ళు, చేతికి ఉన్న కడియాలతో పిడిగుద్దులతో దాడికి తెగబడ్డారు. అడ్డుకోవడానికి వచ్చిన అతని కోడుకు రాకేశ్, పక్కనే నివాసం ఉండే సత్తయ్య మరికొందరు కాలనీ వాసులపై దాడులకు పాల్పడ్డారు.దింతో భయభ్రాంతులకు గురైన మల్లేష్ అన్న నీ కాళ్ళు మొక్కుతా కొట్టవద్దూ అంటూ వెడుకున్న కనికరం లేకుండా నోటికి వచ్చిన బూతులు తిడుతూ దౌర్జన్యానికి తెరవబడ్డారు.వీరిపై దాడి చేస్తున్న సమయంలో కేకలు విన్న స్థానికులు బయటకు వచ్చి దాడికి గురైన వారిని చికిత్స కోసం స్థానిక ప్రయివేటు హాస్పిటల్ కు తరలించారు. మేడిపల్లి పీఎస్ లో ఫిర్యాదు తన భర్త,కుమారుడు పై దాడి చేసిన కార్పొరేటర్ భర్త దానగళ్ల యాదగిరి అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలంటూ బోడుప్పల్ కు చెందిన బైరుగొండ మల్లేష్ భార్య మాధవి,కాలనీ వాసులతో కలిసి మేడిపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ కార్పొరేటర్ భర్త యాదగిరితో మాకు ప్రాణహాని ఉందని ఇప్పటికే అనేక సార్లు మాపై బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. ఎక్కడి నుండో బ్రతకడానికి వచ్చిన మోరు మా దగ్గర అణిగి మణిగి ఉండాలని లేదంటే మీ అంతూ చూస్తామని అనేక మార్లు హెచ్చరించాడని వాపోయారు. ఇప్పటికైన అతని అగడాలై పోలీసు అధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి ఏలాంటి రాజకీయ వత్తిడిలకు తలొగ్గకుండా మాకు న్యాయం చేయాలని బాధితులు మీడియాకు మోర పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వాసురి ఉప్పలయ్య,తోంట నరసమ్మ, బండా నరసింహ,మల్లా కృష్ణ,భగవంత్,ధర్మయ్య,జోగు సుధాకర్, దయ్యాల మహేష్, బడికే సోములు,కాటం స్వామి,భూపాల్, సత్తయ్య, రాఘవ చారీ, బీరప్ప తదితరులు పాల్గొన్నారు. చర్యలుంటాయా అధికార పార్టీ వత్తిడిలు పని చేస్తాయా అన్నది సత్య నియాంశంగా మారింది. కార్పొరేటర్ దానగళ్ల అనితా భర్త యాదగిరి వ్యవహార శైలి అధి నుండి వివాదస్పదంగానే ఉంది. కాలనీ వాసులపైనే కాదు గతంలో ప్రభుత్వ భూముల కబ్జాపై వార్తలు రాసిన జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడ్డాడు. అధికార పార్టీ అండ,మంత్రి మల్లారెడ్డి వెనుక ఉన్నాడనే దైర్యంతో రెచ్చిపోయి నోటికి పనిచెప్పిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు స్వంత డివిజన్ ఓటర్లు, అతని భార్య గెలుపు కోసం కష్టపడిన వారిపై భౌతిక దాడులకు పాల్పడిన ఘటనపై పోలీసులు చర్యలు తీసుకుంటారా లేక మంత్రి అనుచరుడు కావడంతో వెనక్కి తగ్గుతారా వేచి చూడాలి.

# కల్వకుంట్ల కుటుంబంలో తెలంగాణ బంది



### కేసీఆర్ కుటుంబాన్ని అండమాన్ వరకు తరమి కొట్టాలి: రేవంత్ రెడ్డి

**ఖమ్మం, జులై 2 (యదార్థవాది)** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఆదివారం ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పాటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించిన జనగర్జన సభలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ఖమ్మం జనాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరైన ఈ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ఎంతో ఆవేశంగా ప్రసంగించారు. వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వచ్చి తీరుతుందని ఆశాభావం వ్యక్తంచేసిన రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా తిరిగి ఇదే ఖమ్మంలో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహిస్తామని ప్రకటించారు.ఇదే ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఉద్యమానికి పునాది పడిందన్న రేవంత్ రెడ్డి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబంలో బందీ అయిన తెలంగాణకు విముక్తి కల్పించేందుకు మళ్లీ ఇదే ఖమ్మం నుంచి మరోసారి నాంది పలకాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో అడ్డంకులు సృష్టించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఈ జనగర్జన సభకు జనం భారీగా తరలివచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం కొల్లగొట్టిందని మండిపడ్డారు. తెలంగాణ పొలిమేరల నుంచి కేసీఆర్ కుటుంబాన్ని అండమాన్ వరకు తరమి కొట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం సభకు బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఆర్టీసీ బస్సులు ఇవ్వలేదని సభా వేదికపై నుంచి మరోసారి గుర్తుచేసిన రేవంత్ రెడ్డి. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వ గోడలను కూలగొట్టుకుంటూ ఖమ్మం సభకు తరలివచ్చారని అన్నారు. ఖమ్మం జిల్లాలో సీనియర్ లీడర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన చేరిక ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లలో విజయం సాధించేందుకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 109 రోజుల పాటు జనంలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. భట్టి విక్రమార్క మార్చ్ యాత్రలో దృష్టి కొచ్చిన అంశాలు మేనిఫెస్టోగా ఉంటాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని.. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టో ఉంటుందన్నారు. వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ ప్రకటించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సరూర్ నగర్ సభలో యూత్ డిక్లరేషన్ వివరించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వృద్ధులకు రూ. 4వేల పింఛన్ ఇవ్వనున్నామని రాహుల్ గాంధీ ఇదే ఖమ్మం జనగర్జన సభలో ప్రకటించిన విషయాన్ని రేవంత్ రెడ్డి మరోసారి గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమం, అభివృద్ధి అనే రెండు పాదాలపై రాష్ట్రాన్ని నడిపిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు.

## విజయవాడ.. దుర్గమ్మకు తెలంగాణ బోనం

### మహంకాళీ జాతర బోనాల ఉత్సవ కమిటీ



**విజయవాడ రూరల్, జులై 2 (యదార్థవాది)** విజయవాడ ఇంద్ర కీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆషాఢ మాసం సందర్భముగా శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రతి సంవత్సరము వలే (గత 14 సంవత్సరాలుగా) ఈ ఏడాది కూడా తెలంగాణా రాష్ట్రం, హైదరాబాద్ భాగ్య నగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆదివారం శ్రీ అమ్మవారికి బంగారు బోనం సమర్పించింది. బ్రాహ్మణ వీధి లోని జమ్మిదొడ్డి వద్ద ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ స్వాగతం పలికారు. అనంతరం బ్రాహ్మణ వీధి లోని జమ్మిదొడ్డి నందలి దేవతామూర్తుల వద్ద ఆలయ వైదిక సిబ్బందిచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్, ఆలయ కార్యనిర్వహణాధికారి, ట్రస్ట్ బోర్డు సభ్యులు, తెలంగాణా బోనాల మహంకాళీ ఉమ్మడి ఆలయాల కమిటీ వారు పాల్గొని కొబ్బరికాయ కొట్టి కార్యక్రమమును ప్రారంభించారు. అనంతరం తెలంగాణా బోనాల మహంకాళీ ఉమ్మడి ఆలయాల కమిటీ వారు జమ్మిదొడ్డి నుంచి వివిధ కళాకారుల వేషధారణలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలతో సుమారు 500 మంది పైగా ఊరేగింపుగా బయలుదేరి రథం సెంటరు, ఘాట్ రోడ్డు మీదుగా అమ్మవారికి సమర్పించు బంగారు బోనం తలపై ఉంచుకుని అమ్మవారి ఆలయమునకు కాలినడకన చేరుకోగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్, కార్య నిర్వహణాధికారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ బోనాల మహంకాళీ ఉమ్మడి ఆలయాల కమిటీ సభ్యులు కనకదుర్గ అమ్మవారిని దర్శనము చేసుకొని, పూజలు నిర్వహించి అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం ఆలయ వేద పండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ట్రస్ట్ బోర్డు చైర్మన్ కార్య నిర్వాహణాధికారి అమ్మవారి శేషవస్త్రములు, ప్రసాదములు అందజేశారు. ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, నంబూరి రవి, చింకా శ్రీనివాసులు, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవీ కృష్ణ, తొత్తడి వేదకుమారి, భాగ్య నగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజు, సభ్యులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పి.చంద్రశేఖర్, పర్యవేక్షకులు, అధికారులు పాల్గొన్నారు.

## గర్భగుడిలో నేతల తిష్ట

### భక్తులకు అమ్మవారి దర్శనం కరువు

### అంబర్ పేట మహంకాళి అమ్మవారి భక్తుల ఆందోళన



**బాగ్అంబర్ పేట్, జూలై 2(యదార్థ వాది):** అంబర్ పేట మహంకాళి దేవాలయానికి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులకు రాజకీయ నేతల తాకిడి ఇబ్బందిగా మారింది. ఆషాడ మాస బోనాల వేడుకల సందర్భంగా ఆది, మంగళ, శుక్రవారాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయానికి వస్తుంటారు. అదేవిధంగా వివిధ పార్టీలకు చెందిన స్థానిక నేతలు, కార్యకర్తలు సైతం దేవాలయానికి వస్తున్నారు. దేవాలయానికి వస్తున్న రాజకీయ నాయకులకు అంబర్ పేట దేవస్థాన సేవాసమితి వారు ప్రత్యేక దర్శనాన్ని కల్పిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో రాజకీయ నాయకులు దేవాలయంలోని గర్భగుడి సమీపంలోకి వెళ్లి అమ్మవారికి అడ్డుగా చాలాసేపు నిలబడుతున్నారు. దీంతో దర్శనానికి వచ్చే తమకు అమ్మవారు కనిపించడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై దేవాలయ కమిటీ వారిని ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వడం లేదని వారంటున్నారు. ఇటు రాజకీయ నేతల తాకిడి, దేవాలయ కమిటీ నిర్లక్ష్యం కారణంగా తాము అమ్మవారిని దర్శించుకోలేక పోతున్నామని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవాలయ కమిటీ ప్రతినిధులు స్పందించి తమకు అమ్మవారి దర్శన భాగ్యం కలిగేటట్లు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ లో చేరిన పొంగులేటి బృందం

### ముగిసిన భట్టి పీపుల్స్ మార్చ్ యాత్ర
### బిఆర్ఎస్ ను ఇంటికి పంపడం కాంగ్రెస్ తోనే సాధ్యం



**ఖమ్మం, జులై 2 (యదార్థవాది)** తెలంగాణ కాంగ్రెస్ జనగర్జన సభ ఆదివారం లక్షలాది మందితో జరిగింది.ఈ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు.సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్? మార్చ్? పాదయాత్ర ఆదివారంతో ముగిసింది.మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఖమ్మంలో కాంగ్రెస్ జనగర్జన సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాహుల్ గాంధీ పొంగులేటికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పొంగులేటితో పాటు పిడమర్తి రవి,మువ్వ విజయ్ బాబు,అరికెల నర్సారెడ్డి,పాయం వెంకటేశ్వర్లు,కనకయ్య,డీవీ రావు,పలువురు నేతలు హస్తం పార్టీలో చేరారు.పొంగులేటి అనుచరులు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ రాహుల్ కండువా కప్పి పార్టలోకి ఆహ్వానించారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ను బంగాళాఖాతంలో వేయాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ మాయమాటలు చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలోనే ఎనిమిది వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, రైతుల రుణాలు మాఫీ చేస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని పొంగులేటి అన్నారు. అధికారంలోకి రాగానే డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా రైతులు, యువతకు ఇచ్చిన అన్నీ హామీలు నెరవేరుస్తామన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ను కాంగ్రెస్ పార్టీనే ఇంటికి పంపిస్తుందన్నారు. కాంగ్రెస్ జనగర్జన సభకు అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం వారం రోజులుగా ఎన్నో ఇబ్బందులు పెట్టిందన్నారు.తెలంగాణ ప్రజల కోరిక మేరకు తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ దే అధికారం తెలంగాణ ఆకాంక్షను అర్థం చేసుకుని సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.తెలంగాణ ఇస్తే ఏపీలో కాంగ్రెస్ చచ్చిపోతుందని తెలిసినా రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. రెండు సార్లు కేసీఆర్ అధికారంలోకి వచ్చినా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. నిరుద్యోగ భృతితో పాటు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు.ఆరు నెలల పాటు అన్ని వర్గాలను కలిసి, వారి నిర్ణయం మేరకు కాంగ్రెస్ లో చేరారని పొంగులేటి స్పష్టం చేశారు.తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో వేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలన్నారు.



వేములవాడ, జూలై 2 (యదార్థవాది) వేములవాడ పట్టణంలోని తిప్పాపురం శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం వేద పండితుల అధ్వర్యంలో బాబాకు క్షీరాభిషేకము,పుష్పార్చన,ప్రత్యేక పూజలు జరిపించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం 10 గంటల నుండి భక్తి సంగీత విభావరి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మధ్యాహ్నం సాయి బాబాకు హారతి, భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ వేడుకల్లో బాబా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు స్వీకరించాల్సిందిగా శ్రీ షిర్డీ సాయిబాబా సేవా సమితి సభ్యులు తెలిపారు.

## భవిష్యత్తరాలకు.. కాలుష్య రహిత వాతావరణం అందించాలి



**బాలాపూర్, జులై 2 (యదార్థ వాది) :** భవిష్యత్తరాలకు కాలుష్యం లేని వాతావరణం అందించేందుకు సమాజం కృషి చేయాలని జీహెచ్ఎమ్ సీ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, వనస్థలిపురం ఎస్ హెచ్ ఓ జలందర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీలో జాగృతి అభ్యుదయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భావన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన పర్యావరణం. మానవ నైజం కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సైజ్ మొక్కలు నాటి తులసి మొక్కలు, వస్త్ర సంచులు, ఆద్యాత్మిక విలువలు గల పుస్తకాలు, డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం వల్ల ఆక్సిజన్ కోసం సిలండర్ల అవసరం రాదని, ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సాయి శాంతి సహాయ సేవ సమితి అధ్యక్షురాలు డా. ఎర్రం పూర్ణశాంతి గుప్తా మాట్లాడుతూ పర్యావరణ కృషి కోసం ప్లాస్టిక్ కవర్లను వాడకుండా, వస్త్ర సంచులనుతమవెంటఉంచుకోవాలని,అడవులను పెంపొందించేందుకు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు ఇస్మాయిల్, జగన్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ల ఎంపిక ఎంఈఓ ఫుల్ చంద్

**డోర్నకల్, జూలై 2 (యదార్థవాది)** స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశం కొరకు మండల స్థాయి ఎంపిక ఈ నెల 5 వ తేదీన జరుగుతోందని ఎంఈఓ ఫూల్ చంద్ అన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 4 వ తరగతి 2013, 14 మధ్య పుట్టినవారు మాత్రమే, ఐదవ తరగతిలో రెండు వేల పద ముడు, పద నాలుగులో మధ్య పుట్టినవారు మాత్రమే, నాలుగవ తరగతి లోకి ప్రవేశం కావాల్సిన విద్యార్థులకు డోర్నకల్ జెడ్పిఎస్ఎస్ పాఠశాల నందు ఉదయం పది గంటల నుండి పా నేడు గంటల వరకు నిర్వహిస్తామని ఆసక్తి గల క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్ పుట్టినరోజు ధృవీకరణ పత్రం తో హాజరు కావాలని ఫిజికల్ టెస్ట్ ప్రావీణ్యం ఆధారంగా జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని ఎంఈఓ ఫూల్ చంద్ అన్నారు. సెలక్షన్ మండల పరిధిలోని పిడి, పెయింట్లు పాల్గొని ఉత్తమ క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని వివరాలకు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వై మరియా మాణిక్యమ్మ, శ్యాంబాబును సంప్రదించాలని కోరారు.

## వైద్య వృత్తి పవిత్ర మైనది



**తాండూరు, జులై 2 (యదార్థవాది):** వైద్యుల దినోత్సవంను పురస్కరించుకుని బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ గోపాల్కు, ఆయుష్ వైద్యులు సురేష్ కుమార్ కు, మండల పరిధిలోని నవల్గ గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీకాంత్ కు ఆసుపత్రి వైద్య సిబ్బంది పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. డాక్టర్లకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి అమృత, వైద్య సిబ్బంది మాట్లాడుతూ డాక్టర్ వైద్య వృత్తి పవిత్రమైందని తెలిపారు. డాక్టర్లు అందరికీ సమాన భావంతో వైద్య సేవలు అందిస్తారని వివరించారు. ప్రపంచాన్నే గడగడ లాడించిన కరోనా వైరస్ మహమ్మారి విస్తరిస్తున్న సమయంలో డాక్టర్లు భయపడకుండా, కరోనా వైరస్ మహమ్మారిని ఎదుర్కొని ప్రజలకు వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. కరోనా వైరస్ మహమ్మారి నుండి కోట్లాదిమంది ప్రజల ప్రాణాలను డాక్టర్లే కాపాడారన్నారు. కావున డాక్టర్లకు ఈ సందర్భంగా వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ డాక్టర్లను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ శాంతా మణి, స్టాఫ్ నర్స్ అనిత ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



**కంగ్టి, జూలై 2 (యదార్థవాది)** జన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం కంగ్టి గ్రామంలో పోచమ్మగెలిలో జరిగింది. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల అధ్యక్షుడు సిద్దారెడ్డి గ్రామ అధ్యక్షుడు సచిన్ మండల యువత అధ్యక్షుడు ఎదురే నగేష్ పాల్గొన్నారు. గడప గడపకు తిరుగుతూ రాష్ట్రంలో ప్రజలకు కేంద్రము నుండి అందుతున్న సంక్షేమ పథకాలను బిజెపి నాయకులు వివరించారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే బీఆర్ఎస్ అమ్ముడు పోతారన్నారు. మోడీ నాయకత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎదురే నగేష్ అన్నారు. కార్యక్రమం లో పార్టీ సీనియర్ నేతలు రాంరెడ్డి పాటిల్ కొటే బసప్ప యువత ఉపఅధ్యక్షుడు గుండప్ప కార్యదర్శి తుకారం బూరె మల్గొండ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులతో ఆత్మీయ సమ్మేళనం, వనభోజన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. అదేవిధంగా ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను తాను గుర్తు పడతానని వారి బాధలు సమస్యలు మాకు తెలుసు అన్నారు. మీ అండదండలతో మీ సహకారంతో గతంలో ఘనవిజయం సాధించానని, మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.



ఈసారి ఉప్పల్లో అత్యధిక మెజారిటీ గెలిపించుకోవాలన్నారు. దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయడంతో పాటు కేటీఆర్ సభను విజయవంతం చేయడంలో కార్యకర్తలు నేతలు చేసిన కృషి అభినందనీయ మన్నారు. మీ ప్రేమ అభిమానాలకు రుణపడి ఉంటానని, మీకు శిరస్సు



వంచి నమస్కరిస్తున్నానని మీ ప్రేమ అభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తన్ మన్ దన్ తో.. ప్రతి కార్యక్రమం విజయవంతం

### ప్రతి నాయకుడి పనితీరును కేంద్రం గమనిస్తుంది: ఇలంగో



**రాజేంద్రనగర్, జూలై 2 (యదార్థవాది)** భారతీయ జనతా పార్టీ ఏ కార్యక్రమాన్ని అప్పగించిన రాచూరి రాజశేఖర్ తన్ మన్ దన్ తో ప్రతి కార్యక్రమం విజయవంతం చేస్తుండడం సంతోషంగా ఉందని ప్రతి నాయకుడి పని తీరును నేరుగా కేంద్రం గమనిస్తున్నదని టి.ఇలంగో అన్నారు. అత్తాపూర్ డివిజన్ లాలా లజపత్ రాయ్ శక్తి కేంద్రం సమావేశం జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి శక్తి కేంద్రం ఇంఛార్జి రాచూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన టీ. ఇలంగో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ నాయకత్వంలో లాలా లజపత్ రాయ్ శక్తి కేంద్రం చాలా శక్తి వంతం అయ్యిందని అన్నారు. ఉదాహరణ తమిళనాడులో ఉండే నన్ను ఈ శక్తి కేంద్రానికి పంపడమే లాలా లజపత్ రాయ్ శక్తి కేంద్రం రాష్ట్ర పార్టీ దృష్టిలో ఉందని ఇప్పుడు జాతీయ పార్టీ దృష్టికి తీసుకెళ్లానని కష్టపడి పని చేసే వారికి పార్టీ కచ్చితంగా తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. రాచూరి మాట్లాడుతూ ఏ కార్యక్రమం అయిన విజయవంతం కావాలంటే కార్యకర్త శ్రమనే అన్నారు. బీజేపీ అంటేనే కార్యకర్తల పరిశ్రమ మూడు బూత్ ల శక్తి కేంద్రాలకు జాతీయ పార్టీ పరిశీలకుడిని తమిళనాడు నుండి పంపడంతో కార్యకర్తలకు ఉత్సాహం రెట్టింపు అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.మల్లారెడ్డి ఎస్.విజయ్ సాయి యాదవ్ మునిందర్ పటేల్ సంతోష్ కొలేకర్ అంకుర్ బన్సల్ రందీర్ సింగ్ రామమూర్తి రఘునందన్ సుందర్ సంతోష్ వర్మ లక్ష్మినారాయణ సత్యనారాయణ అగర్వాల్ దామోదర్ కసాట్ రాకేష్ టాకుర్ ఆకాష్ పూజ కుసుం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దవేడులో.. సీసీ రోడ్ల పనులు ప్రారంభం

### పెద్దవేడు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్



**రంగారెడ్డి జిల్లా, జూలై 2 (యదార్థవాది)** షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ హెచ్ఎండిఏ 10 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఆదివారం నాడు గ్రామస్థులు, పంచాయితీ సభ్యులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణానికి గాను పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, రంగారెడ్డి జిల్లా సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్దే తన లక్ష్యమని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం కోసం వచ్చిన 10లక్షల నిధులను ఖర్చు చేసి గ్రామ పుర వీధులు సుందరంగా తీర్చిద్ద డానికి తన శాయక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చక్కటి సుదర్శన్ రెడ్డి, వార్డ్ మెంబర్ నవీన్ గౌడ్, జనార్దన్ గౌడ్, కిషన్ నాయక్, లావణ్య, నారాయణ, కోఆప్షన్ నెంబర్ లు బొప్పి శేఖర్ చాకలి యాదయ్య, ఖమ్మం యాదయ్య, గ్రామ పెద్దలు గౌండ్ల నరసింహులు గౌడ్ చక్కటి రాజేశ్వర్ రెడ్డి చక్కటి రఘుపతి రెడ్డి బొప్పి మహేందర్ రవి గజ యాదయ్య సూర్యకాంత్ రెడ్డి గ్రామ ప్రజలు మహిళలు మాజీ వార్డ్ మెంబర్ గౌండ్ల పుష్పమ్మ నరసింహులు గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

# రేణుకా చౌదరి వ్యాఖ్యలపై ఆగ్రహం

### దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు



**ఏలూరు, జులై 2 (యదార్థవాది)** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఖమ్మం మాజీ ఎంపీ గారపాటి రేణుక చౌదరి మాట్లాడిన మాటలు ఆమె అగ్రకుల అహంకారానికి నిదర్శనంగా కనబడుతున్నవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలను క్రమశిక్షణ లేకుండా పోయింది మోహన్ రెడ్డిని చూసుకొనిదళితులు బీసీలు ఎస్టీలు పెట్రేగిపోతున్నారు అరాచకాలు చేస్తున్నారని ఆమె వ్యాఖ్యానించడం జరిగింది విషయాన్ని దళిత సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తూ ఉంది జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా రంజక పాలను కొనసాగిస్తున్నారు. పేద ప్రజలు అయితే ఎవరైతే ఉన్నారో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు లబ్ది నేరుగా వారి ఖాతాలోకి జమవుతూ ఉన్నది ఎలాంటి పరిపాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాదని కమ్మలకు అధికారం దక్కదన్న అక్కసుతో ఆమె కాంగ్రెస్ పార్టీ అయినా కమ్మ కుల పిచ్చి చూయించిందని ఆయన ధ్వజమెత్తారు. ఆమె వెంటనే ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే బేషరతుగా దళితులకు బీసీలకు చెప్పాలి ఆమె మాటలు వెనక్కి తీసుకోవాలి లేని పక్షంలో తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన మాట్లాడడం జరిగింది మీ పార్టీలు జండాలు మోయడానికి మా దళితులు కావాలి బీసీలు కావాలి మా భుజాల మీద మీరు మిమ్మల్ని ఎక్కించుకొని సింహాసనాల మీద కూర్చోబెడుతూ ఉంటే ఆ వర్గాల మీద మీరు ఆధిపత్య ధోరణి అవలంబిస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి దళితులు బీసీలు ఎస్టీలు మైనారిటీలను గుండాలు రౌడీలుగా అరాచక వాదులుగా చిత్రీకరించి విధంగా మాట్లాడి ఎస్టీ బీసీ మైనారిటీల మనోభావాలు దెబ్బతీసిన రేణుక చౌదరిపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చర్యలు తీసుకోవాలి లేకపోతే ఈ ప్రభావం రాబోయే ఎన్నికల్లో పార్టీపై ప్రభావం పడుతుంది. సరిగా దళితులు బీసీలు మీ పార్టీకి దూరమయ్యే ప్రమాదం ఉంది పక్కాగా రేణుక చౌదరి నిలబడిన నియోజకవర్గంలో దళితులు బీసీలు ఏకమై ఓడిస్తామని సందర్భంగా తెలియజేస్తామని అన్నారు.

# తొలగించిన విగ్రహాలను ప్రతిష్టించండి

- **తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్**
- **భూమన అభినయ్ రెడ్డి**



**తిరుపతి, జూలై 2 (యదార్థవాది):** తిరుపతి శ్రీనివాస సేతు నిర్మాణ పనుల్లో భాగంగా శ్రీనివాస సేతు ఏర్పాటు కోసం తొలగించిన ప్రతి ఒక్క ప్రతిష్ఠాత్మక, మహనీయుల విగ్రహాలను తిరిగి పూర్తి అయిన శ్రీనివాస సేతు క్రింద ఏర్పాటు చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచనలు జారీ చేశారు. శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ముందరన్న ప్రాంతాన్ని ఆదివారం కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. గతంలో ఈ ప్రాంతంలో ఎమ్మెస్ సుబ్బలక్ష్మి, తెలుగు తల్లి విగ్రహాలు అదేవిధంగా పూర్ణకుంభం ఉండేవని, శ్రీనివాస సేతు పనుల్లో భాగంగా వాటిని భద్రంగా తొలగించి భద్రపరచడం జరిగిందని, శ్రీనివాససేతు పనులు పూర్తి అయిన వెంటనే ఆయా విగ్రహాలను ఏఏ స్థలాలలో ఉంచాలో పరిశీలించి తగు జాగ్రత్తలతో వాటిని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా యాత్రీకులు ఎక్కువగా తిరిగే ఈ ప్రాంత పరిసరాలు శుభ్రంగా వుండడంతో బాటు, ఆకర్షణీయంగా వుండేలా రూపొందించాలన్నారుఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, కార్పొరేటర్ లడ్డు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షణలో ప్రసాదం వితరణ

### ప్రింట్ మీడియా పబ్లిషర్స్ ఎడిటర్స్ జర్నలిస్ట్ ఫెడరేషన్




**సింహాచలం, జూలై 2 (యదార్థవాది)** శ్రీ సింహాచలం లక్ష్మీ నృసింహ స్వామి గిరి ప్రదక్షణ సందర్భంగా ప్రింట్ మీడియా పబ్లిషర్స్ ఎడిటర్స్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (పిఎంపిఈజెఎఫ్) వారి ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణలో పాల్గొంటున్న భక్తులకు ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి.సూర్యభాగవన్, వి.శ్రీనివాస జగన్ మోహన్ లు స్థానిక ఎంఎంటిసి కాలనీ బస్సు స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా ఫెడరేషన్ కోశాధికారి జనగం జోషి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యులు సంక్షేమ సంఘం సహకారంతో సింహాచలం దేవస్థానం మెట్ల వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగూరి గణేష్, ఫెడరేషన్ సభ్యులు భాగ్యరాజ్, సూర్య ప్రకాష్ పట్నాయక్, తేజేష్ పాల్గొని భక్తులకు ప్రసాదం అందించారు.

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



**గంభీరావుపేట, జులై 2 (యదార్థవాది)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్రా లింగాపూర్ గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు గ్రామ శాఖ అధ్యక్షులు బుల్లి మహేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేంద్రం నాయకులు ఎర్ర రామయ్య గౌడ్ కమ్మరి రాజారాం, దేవా గౌడ్ శంషాద్దీన్ అలా సాయి రెడ్డి పాక దేవరాజు మహిళా సంఘం అధ్యక్షురాలు ఇందూరు భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్కమ్ టాక్స్.. సలహా మండలి సభ్యులుగా ఫాల్గుణ

### పలువురు ప్రముఖుల అభినందనలు



**తిరుపతి, జూలై 2 (యదార్థవాది)** ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఫాల్గుణ కుమార్ను భారత ప్రభుత్వం గుర్తించింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ సలహా మండలి సభ్యులుగా నియమించారు. ఈ మేరకు భారత ప్రభుత్వం నుంచి ఫాల్గుణ కుమార్ కు ఉత్తర్వులు అందాయి. ఆదివారం హోటల్స్ అసోసియేషన్ నేతల ఆధ్వర్యంలో ఫాల్గుణ కుమార్కు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చిల్లీస్ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధినేత చిల్లీస్ అంజి తన బృందంతో కలిసి ఫాల్గుణ కుమార్ ను దుష్యాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం చిల్లీస్ అంజి మాట్లాడుతూ ఫాల్గుణ కుమార్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో హోటల్స్ అసోసియేషన్ నేతలు హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధినేత చిల్లీస్ అంజి బృందం తో పాటు సభ్యులు స్నేహితులు రాజా తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి ఐక్య వేదిక.. ప్రధాన కార్యదర్శిగా హీరాలాల్

### తేజావత్ ను సన్మానించిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ దంపతులు



**కాప్రా, జులై 2 (యదార్థవాది)** లంబాడి ఐక్య వేదిక రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తేజవత్ హీరాలాల్కు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా కప్పి సన్మానం చేసిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్లు కలసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు ధీరావత్, హన్మంత్ నాయక్, కో-ఆర్డినేటర్, ఆర్.డి.దశరథ్ నాయక్, ఇంచార్జ్ ధీరావత్ శ్రీనివాస్ నాయక్ బిల్డర్, డి.ధంజి నాయక్, ఘుగలోత్ రవి నాయక్. డి.లక్ష్మణ్ నాయక్, చిన్నా నాయక్, హరి నాయక్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన మహిళలు

### హెూం మంత్రి మహమూద్ అలీ



**హైదరాబాద్, జూలై 2 (యదార్థవాది)** బి ఆర్ ఎస్ పార్టీ అన్ని మతాల ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేసే నిజమైన, ఆచరణాత్మక లౌకిక పార్టీ అని రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ అన్నారు. హైదరాబాద్ పాతబస్తీలోని ఇతర పార్టీలకు చెందిన నలభై మంది మహిళా కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో ఆదివారం చేరారు. అజంపూర పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెూం మంత్రి వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర హెూంమంత్రి మహమ్మద్ మహమూద్ అలీ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుడు రజా అలీ మీర్జా ఆధ్వర్యంలో పాత నగరంలోని కాంగ్రెస్, ఇతర పార్టీ కార్యకర్తలు పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఉన్న పథకాలన్నీ తెలంగాణ ప్రభుత్వంలోనే ఉన్నాయని, అవన్నీ అమలు చేస్తున్నామని, ఈ ఘనత ఒక్క తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, ఆయన లౌకికవాదానికి దేశవ్యాప్తంగా పేరుగాంచారని, తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి రాష్ట్రం రోజురోజుకూ అభివృద్ధిపథంలో దూసుకుపోతోందన్నారు. గత తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రం అసాధారణ అభివృద్ధిని సాధించిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు స్కాలర్‌షిప్‌ల పేరుతో కేవలం రెండు వందల రూపాయలు మాత్రమే అందించారని, కానీ తెలంగాణ ఏర్పాటైన తర్వాత స్కాలర్‌షిప్‌ల మొత్తాన్ని నిరంతరం పెంచుతూనే ఉన్నారన్నారు. వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, దివ్యాంగులకు పెన్షన్ అందిస్తున్నది తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. వాస్తవాలు లేని గుజరాత్ మోడల్‌ను కొంతమంది ప్రచారం చేస్తున్నారని, గుజరాత్ ప్రజలు ఉపాధి, విద్యుత్, నీరు ఇతర సమస్యలతో బాధపడుతున్నారని హెూంమంత్రి అన్నారు. ఇక అక్కడి ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని, దేశంలోనే ఏ రాష్ట్రమైనా మోడల్‌గా ఉంటే అది తెలంగాణ రాష్ట్రమేనని ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం గత తొమ్మిదేళ్లుగా అద్భుతంగా అభివృద్ధి చెందుతోందని, ఆ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే తెలంగాణా ప్రజలకే కాదు, ఇతర రాష్ట్రాల ప్రజలకూ ఎంతో అభిమానం ఉందన్నారు .దేశ వ్యాప్తంగా ప్రజల చూపు కేసీఆర్ పైనే ప్రధాన మంత్రిగా ఉందని తెలిపారు. తెలంగాణ రైతులకు కేసీఆర్ అమలు చేస్తున్న ప్రత్యేక పథకాలను ఇతర పార్టీల నేతలు చూసి ఆశ్చర్యపోతున్నారని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా హెూంమంత్రి రైతు బంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, ఉచిత నీరు. దీంతోపాటు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్, షాదీముబారక్, ఫీజు రీయింబర్స్‌మెంట్, సివిల్ సర్వీస్ ఉచిత కోచింగ్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు తదితర పథకాలను సవివరంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లయఖ్ అలీ, నర్గీస్‌బాను, ఫాతిమా అక్బర్, నాదర్ బేగం తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాటాలు నిర్వహించాలి

**ఐఎఫ్టీయూ జాతీయ అధ్యక్షురాలు అపర్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్**

**గోదావరిఖని:** గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐ ఎఫ్ టి యు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన సదస్సు నిర్వహించారు.జాతీయ అధ్యక్షురాలు అపర్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్ లు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, కార్మిక హక్కులను కాలరాస్తూ కట్టు బానిసలుగా చేస్తున్నాయన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణకై, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్,స్కీం వర్కర్ల పర్మినెంట్,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడుల రద్దుకై కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు 12 గంటలకు మార్చి కార్మికుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు, బడా పెట్టుబడి దారులకు దోచిపెడుతుందని విమర్శించారు. అలాగే 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులు గా కుదించి కార్మిక హక్కులను హరించి వేస్తుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు 27 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే రాజన్న, ఐ కృష్ణ, ఎ వెంకన్న, ఈ నరేష్, బి అశోక్, చిలుక శంకర్, ఎం దుర్గయ్య, బి బుచ్చమ్మ, టి రాంకీ, కె లింగమూర్తి, బి బుచ్చయ్య, ఎస్ మనోజ్, బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో మరింత మేలు

**ఎంపీపీ ఈశ్వరి**

**అరకు, జూలై 2 (యదార్థవాది)** జగనన్న సురక్షతో ప్రజలకు మరింత మేలు చేకూరుతుందని దుంబ్రిగూడ ఎంపీపీ ఈశ్వర్ అన్నారు. ఆదివారం దుంబ్రిగూడ మండలంలోని మండలంలోని సొవ్వా పంచాయతీ పరిధి ఒడియా వలస మాలివలస గ్రామాలల్లో జగనన్న కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడికి ప్రభుత్వ పథకాలు అందించడమే జగనన్న సురక్ష ఉద్దేశం అన్నారు. అట్టడుగు వర్గాల వారికి 100 శాతం ప్రభుత్వ పథకాలు అందాలని అర్హులైన ఎవరు సంక్షేమ పథకాలకు దూరం కాకూడదని లక్ష్యంతో ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి తల పెట్టారని ఆమె చెప్పారు. ఈ అవకాశాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ నరసింహారావు సచివాలయ కన్వీనర్ రఘునాథ్ గ్రామ వాలంటీర్ కుధూర్ కృష్ణ వార్డు సభ్యులు జైసన్ నాయుడు వైకాప సీనియర్ నేత సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న.. పలకజీడిలో వైద్య శిబిరం



**పాడేరు, జూలై 2 (యదార్థవాది) :** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మారుమూల పలక జీడిలో ఈనెల 7న జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు కొయ్యూరు సీఐ స్వామి నాయుడు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని చంటి పిల్లలకు స్త్రీలకు సంబంధిత వైద్య నిపుణులు వస్తున్నారని కావున వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని సీఐ కోరారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని మొదటి బహుమతి 25 వెలు ద్వితీయ తృతీయ బహుమతులకు 10వెలు ఇస్తున్నట్టుగా సీఐ తెలిపారు. అలాగే పాల్గొనదలిచిన టీంలు కొయ్యూరు మంప పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మంప ఎస్సైలు రాజారావు లోకేష్ కుమార్ పాల్గొన్నారు.

## హైనా దాడిలో లేగదూడ మృతి



**చిగురుమామిడి, జూలై 2 (యదార్థవాది) :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బిల్లా రాజిరెడ్డి శారదలకు చెందిన లేగ దూడపై హైన దాడి చేసి హతమార్చినట్లు బాధిత రైతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన లేగదుడపై తెల్లవారు. జాముున పొలం వద్దకు వెళ్లేసరికి దాడి చేసి పారిపోతున్నట్లు చెప్పారు. లేగదుడ మృతి చెందిన సంఘటనపై ఫారెస్ట్ అధికారులకు, పశువైద్యాధికారికి సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. దాదాపు సంవత్సరన్నర లేగదుడ మృతి చెందడంతో దాదాపూ 15వేల రూపాయల వరకు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు రాజిరెడ్డి శారద ప్రభుత్వాన్ని కోరారు.

## నిడమానూరు వద్ద బోల్తా పడిన లారి



**విజయవాడ, జూలై 2 (యదార్థవాది)** విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు జాతీయ రహదారి పై డ్రైవర్ నిద్ర మత్తులో లారీని డివైడర్ ఎక్కించడంతో వాహనం అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. పటమట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం కోళ్ల మేత లోడుతో గుజరాత్ నుంచి బొమ్మలూరు వెళుతున్న లారీ నిడమానూరు వాల్వో కార్ల షో రూం వద్దకు వచ్చే సరికి డ్రైవర్ నిద్ర మత్తులో డివైడర్ ఎక్కించాడు. అదుపు తప్పి లారీ రోడ్డు పైనే బోల్తా పడింది. ఎటువంటి ప్రాణ నష్టం జరుగక పోవటం వలన అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన వలన ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది. జేసీబీల సహాయంతో బోల్తా పడిన లారీని పక్కకు తీసి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# గుంతల మయంగా జవహార్ నగర్

### జవహర్ నగర్ బీజేపీ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణంపై పరిశీలన

**జవహర్ నగర్, జూలై 2 (యదార్థవాది)** తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాప్రా మండలంలోని జవహర్ నగర్ నగరపాలక సంస్థకు ముఖ్య పట్టణం దీని పరిపాలన నిర్వహణ జవహర్ నగర్ నగరపాలక సంస్థ నిర్వహిస్తున్నది. అనునిత్యం వేలమంది ప్రయాణించే జవహర్ నగర్ లోని బాలాజీ నగర్ ప్రధాన రహదారి నిన్న సాయంత్రం ఒక్క వాన కే రోడ్డంతా అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు, ప్రయాణీకుల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా కనీసం రెండు కిలోమీటర్ల ఒక్క రోడ్డును సరిగ్గా పూర్తి చేయలేని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి, మేయర్, డిప్యూటీ మేయర్ రోడ్డును పూర్తి చేయక పోవడం విడ్డూరం. అలాగే స్థానికంగా కాలనీలలో సరైన డ్రైనేజీ వ్యవస్థకు ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా ఇష్టారాజ్యంగా గతుకులతో అతుకుల బొంతలా రోడ్డు నిర్మాణం చేయిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మేయర్, డిప్యూటీ మేయర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా మిగిలిపోయిన డాంబర్ ను తీసుకువచ్చి తూతూ మంత్రంగా రోడ్డు పనులు చేయడం అధికార పార్టీ పనితీరుకు నిదర్శం. జవహార్ నగర్‌లోకనీసమౌలిక సదుపాయాలైన పార్కు ప్లేగ్రౌండ్, రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేదు బస్ స్టాండ్ల నిర్మాణం, హాస్పిటల్, డిగ్రీ కళాశాల స్థలం, గ్రంథాలయం, చెరువుల సుందరీకరణ, ఇల్లు కట్టుకుంటే ఇండ్ల పర్మిషన్ లేకపోవడం, జవహర్ నగర్ లో నివసించే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకపోవడం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడమే పనిగా బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకుల తీరుగా కనిపిస్తున్నది. స్థానిక కార్పొరేటర్లు ప్రజా అవసరాలను గాలికి వదిలేసి గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా అక్కడక్కడ డ్రైనేజీ రోడ్లు వేస్తూ ఏదో సాధించామంటూ ప్రగల్భాలు పలుకుతూ, డోలు దప్పులతో ఊరేగింపు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక అభివృద్ధిలో జరగవలసిన పనులు గురించి మళ్లీ ప్రజలను మభ్య పెడుతున్నారు. ఒకవైపు గతుకుల గుంతల్లో జవహర్ నగర్ ప్రజల అవస్థలు పడుతున్న ఏదో సాధించామని కార్మిక శాఖమంత్రి మల్లారెడ్డి, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల ఊరేగింపులు చేసుకుంటూ సంబరాలు చేసుకోవడం తప్ప జవహర్ నగర్ ను అభివృద్ధి చేసింది శూన్యం అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రంగుల శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# సిపిఎం యాత్రకు ప్రజల నీరాజనం



**హనుమాన్ జంక్షన్, జూలై 2 (యదార్థవాది)** సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలవరం నిర్వాసితుల పోరుకేక మహాపాదయాత్ర ఆదివారానికి 13వ రోజుకు చేరింది. బాపులపాడులో యాత్రకు ఏవి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. కేశవరావు జెండా ఊపి ప్రారంభించగా మండుటెండను, వడగాలులను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగింది. గ్రామ గ్రామాన పేదలు, రైతులు, కూలీలు, టిడి పి, వైసిపి నాయకులు యాత్రపై పూల వర్షం కురిపించారు. నిర్వాసితుల పోరాటానికి తమ మద్దతు ప్రకటించారు. సివి ఎం.రాష్ట్ర కార్యదర్శి, వి. శ్రీనివాసరావు నేతృత్వంలో సాగుతున్న యాత్ర కృష్ణాజిల్లా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్లో ప్రారంభమై వీరవల్లి ముఖద్వారం వద్దకు రాగానే తెలుగు రైతు రాష్ట్ర నాయకులు గుండవనేని ఉమావరప్రసాద్ స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు. గ్రామంలోని సచివాలయం సెంటర్లో ఆశా వర్కర్లు, అంగన్వాడీలు స్వాగతం చెప్పారు. అనంతరం ఎన్టీర్ బొమ్మ సెంటర్లో వైఎస్సార్సిపి నాయకులు కృష్ణప్రసాద్, చిలకపాటి పద్మనాభ రావు, ఇతర రైతు నాయకులు, గ్రామ పెద్దలు యాత్రకుపూలతో స్వాగతం పలికారు. యాత్ర బృందానికి మజ్జిగ, మంచి నీరు అందించారు. అంగన్వాడీ, ఆశవర్కర్లు యాత్ర సారధి శ్రీనివాసరావును కలిసి తమ మద్దతు తెలిపారు. కోడూరుపాడు పంచాయతీలోని ఉమామహేశ్వరపురంలో యాత్రకు వ్యవసాయ కార్మికులు స్వాగతం పలికారు. మహిళలు శ్రీనివా వీర తిలకం. దిద్దారు. యాత్రలోని వారికి మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ ఉమామహేశ్వరపురంలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారికి అండగా సిపిఎం ఆ ధ్వర్యంలో ఐదేళ్లపాటు నిర్వహించిన పోరాటం విజయం సాధించిందన్నారు. ఇళ్ళు నిర్మించుకున్న పొజిషన్ సర్టిఫికెట్ల ను అధికారులు అందించారన్నారు. అనంతరం పాదయాత్ర బాపులపాడు మండలం అంపాపురం మీదుగా బయలుదేరిన యాత్ర మధ్నాహ్నం తేలప్రోలుకు చేరింది. తేలప్రోలులో పార్టీ నాయకులు టి.వి. లక్ష్మణస్వామి, మండల పార్టీ కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, వెన్నూతల సర్పంచ్ కెల్లాకుల రామ్మోహనరావు, పార్టీ సీనియర్ నాయకులు పిల్లి రాజారావు, సలీమ్, భీమవరపు సుబ్బారెడ్డి తదితరులు స్వాగతం పలికారు. నాయ కులకు పూ లమాలలు వేశారు. మధ్నాహ్నం తేలప్రోలు ఐటిఐ కాలేజీలో విరామం తర్వాత బయలుదేరిన యాత్ర పొట్టిపాడు, ఆత్కూరు, అవుటపల్లి మీదుగా గన్నవరం. చేరుకుంది. ఆర్టీసీ బస్టాండ్ వద్ద గన్నవరం మండల పార్టీ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. యాత్ర సారధి శ్రీనివాసరావుతో కలిసి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, సిహెచ్. బాబూరావు, వి. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వై. కేశవరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. కృష్ణయ్య, కెవిఎస్ రాష్ట్ర కార్యద ర్శి ఆంధ్ర మాల్యాద్రి, కౌలు రైతు సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లా కార్యదర్శులు వి.కిరణ్, ఎ.రవి, సిఐటియు నాయకులు నాగమణి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, చౌటపల్లి రవి, కళ్ళం వెంకటేశ్వరరావు, తదితరులు యాత్రలో నడిచారు.

# వీరశైవుల అభివృద్ధికి కృషి.. ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి



**తాండూరు, జూలై 2 (యదార్థవాది)** తాండూరు వీరశైవ సమాజ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణ పరిధిలోని చెరువు వెంటి ఈశ్వర దేవాలయం సమీపంలోని వీరశైవ కళ్యాణ మండపంలో తాండూరు వీరశైవ సమాజం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరైనారు. సభా సమక్షంలో ఎన్నికల అధికారి నారాయణ ఆధ్వర్యంలో నూతన గౌరవ అధ్యక్షులుగా వాలి శాంత్ కుమార్, అధ్యక్షులుగా ఆర్ బస్వరాజ్, ప్రధాన కార్యదర్శిగా లింగదల్లి రవి కుమార్, సహాయ కార్యదర్శిగా సంపత్ కుమార్, కోశాధికారిగా వాలి శ్రవణ్ కుమార్ తో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో పూలమాలలతో నూతన కార్యవర్గానికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వీరశైవ సమాజం అభివృద్ధికి గతంలో తోడ్పాటు అందించడం జరిగిందని తెలిపారు. వీరశైవ సమాజాభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని వివరించారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ రుద్ర భూమిలో సిసి రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. కళ్యాణ మండపం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గూలి పరమేశ్వర్, జిల్లాగ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, బీసీ కమిషన్ సభ్యులు సుభద్ర పటేల్, మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమళ్, జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ సునీత సంపత్, విజయలక్ష్మి, వీరశైవ సమాజం మాజీ అధ్యక్షులు పటేల్ శ్రీశైలం, సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జులై 6న.. పంచాయతీ కార్మికుల సమ్మె



**దమ్మపేట, జూలై 2 (యదార్థవాది)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కేంద్రంలో 31 గ్రామపంచాయతీ వర్కర్స్ సమావేశం దమ్మపేటలో నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు యార్లగడ్డ భాస్కర్ రావు మాట్లాడుతూ జులై 6న గ్రామ పంచాయతీ వర్కర్స్ తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు. నెలకు 24 వేల రూపాయలు ఇవ్వాలని. ఆరోగ్య భద్రత కల్పించాలని. ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. మి న్యాయమైన హక్కులను సాధించాలని సమ్మె తప్ప వేరే మార్గం లేదని ఆరో తారీకు నుంచి తలపెట్టిన సమ్మెను ప్రతి కార్మికుడు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని మీ న్యాయమైన హక్కులను సాధించుకొనుటకు అవసరమైతే ప్రాణం త్యాగానికైనా సిద్ధపడాలని అనేక ఒడిదుడు కులను తట్టుకొని మన హక్కులను సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తంగెళ్ల ముడీ శివకృష్ణ. ప్రభాకర్ వెంకటేశ్వరరావు రాంబాబు బసవయ్య రామకృష్ణ మోహనరావు అన్నవరం రాములు ఆకుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలి

**కార్పొరేటర్స్ మహంకాళి స్వామి, ఎండి ముస్తఫా**



**గోదావరిఖని:** విఠల్ నగర్ 12వ డివిజన్ లో కుంట సదానందం ఆధ్వర్యంలో ఆదివారం రిటైర్డ్ కార్మికుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్లు మహాకాళి స్వామి, ఎండి ముస్తఫా హాజరై మాట్లాడారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నదని, కెసిఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని కోరారు. రామగుండం నియోజకవర్గంలో మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని, పేద ప్రజల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మారేల్లి రాజిరెడ్డి,చుక్కల శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీలో చేరిన యూత్ సభ్యులు



**గోదావరిఖని:** ఇందిరా నగర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం బీఎస్పీ నాయకులు దేవునూరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో 25 మంది ఇందిరా నగర్ యూత్ సభ్యులు బీఎస్పీ పార్టీ లో చేరారు. ఈ యొక్క కార్యక్రమానికి బీఎస్పీ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా హాజరై యువకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ బహుజన పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచే ఏకైక పార్టీ అని అన్నారు.బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వాన్ని బలపరచాలని యువకులను కోరారు.ఈ కార్యక్రమంలో కాసిపేట స్వామి, పొన్నాల శ్రీనివాస్,జనగామ మల్లేష్, జనంపల్లి శ్రీనివాస్, అంతడుపుల రాజేందర్, రాచర్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షణ ప్రారంభించిన సీపీ

**విశాఖపట్నం, జూలై 2 (యదార్థవాది)** శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సింహాచల దేవస్థాన గిరి ప్రదక్షణ పావంచ( కొండ దిగువున) వద్ద నగర పోలీస్ కమిషనర్ సీ ఎమ్ త్రివిక్రమ్ వర్మ సింహాచలం ఈవో త్రినాథ్ ఆదివారం కొబ్బరి కాయ కొట్టిన అనంతరం జండా ఊపి రథాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులకు మంచినీరు మజ్జిగ పంపిణీ నీడ కోసం షెడ్లు ఏర్పాటు చేశారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు,
నియోజకవర్గం ఆర్‌సీ ఇంఛార్జీలు
మరియు మండల రిపోర్టర్లు కావలెను.
సీనియర్ రిపోర్టర్లకు
ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించగలరు:
8500765666 / 7382765666

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103.
TEL TEL No.: 02022, PUBLISHED FROM: 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. Phone: 8500765666 / 7382765666 E-mail: yaadharthavaadhi@gmail.com